## పశ్చాత్తాప ప్రార్థన

పరమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము,
అపవిత్రమును అగు
మా ప్రతి మాటకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పనికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకు
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకు,
సమస్త కపటవర్తనమునకు,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకు,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చిన
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసిన
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపమలన్నిటికిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలమగుచున్న
మమ్ములను క్షమింప వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి : 8 సంచిక: 12 హైదరాబాద్ 2010 ఏప్రిల్ పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# Young Adult Sahavas

**June 23-28**

మెహెరాబాద్‌లో Young Adult Sahavas June 23-28 దాకా నిర్వహిస్తున్నట్లు బాబా ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

బాబా ప్రేమికులు ఉత్సాహం గలవారు 19-35 సంవత్సరాల వయస్సు మధ్యగల వారందరూ తప్పక పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు www.anbppct.org/ events/ sahavas.php సందర్శించగలరు.

# భావూజీ అమెరికా పర్యటన

2010 ఏప్రిల్ 24 - జూలై 2

మెహెర్‌బాబా ట్రస్ట్ చైర్మన్, భావూజీ ఏప్రిల్ 24న అహ్మద్‌నగర్‌లో బయలుదేరి ముంబయి మీదుగా అమెరికాలోకి స్థానిక బాబా ప్రేమికులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొనేందుకై వెళుతున్నారు. ముందుగా ఏప్రిల్ 25న ముంబాయి చేరి, అక్కడి బాబా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సత్సంగ్‌లో పాల్గొంటారు. ఏప్రిల్ 26న సౌత్ కరోలీనాలో గల మెర్టిల్‌బీచ్ బాబా సెంటర్‌కు చేరి, మే 19 దాకా అక్కడే పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆ తర్వాత, మే 20 నుండి జూన్ 29 దాకా కాలిఫోర్నియా రాష్ట్రంలోగల 'మెహెరానా' సెంటర్‌లో స్థానిక బాబా ప్రేమికుల ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. తిరుగు ప్రయాణంలో జూలై ఒకటికి ముంబాయికి చేరి, అక్కడ్నుంచి అహ్మద్‌నగర్ చేరతారని ట్రస్టువారు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# మెహెర్‌బాబా పత్రిక రాలేదా ??

మీకు పత్రిక రావడంలో ఎలాంటి సమస్య వున్నా **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.

# విజ్ఞప్తి

మెహెర్‌బాబా పత్రికకు వార్షిక చందా రూ. 100/- లేదా జీవిత సభ్యత్వం రూ. 1000/- చెల్లించండి. పత్రిక పురోభివృద్ధికి సహకరించండి. మా అడ్రస్సు ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ , సికింద్రాబాద్-500 087 ఫోన్: 99595-53218





# బాబా సందేశం

Do not seek my blessings which is always wth you, but long for the day when **MY** grace will descend on all who love **ME.** Most blessed are they who do not even long for **MY** grace, but simply seek to do **MY** will.

మీరు నా దీవెనలు, ఆశీర్వచనాలు ఆంశించకండి. నా దీవెనలు మీకు ఎల్లవేళలా వున్నాయి. నన్ను ప్రేమించే వారందరిపైనా నా 'కృప' ప్రసరించే రోజు కోసం వేచి వుండండని- మెహెర్‌బాబా అన్నారు. అదే సమయంలో, నా కృప కోసం కూడా ఎదురుచూడకుండా, నా **'ఇచ్ఛ'** ప్రకారం నడుచు కోవాలనుకునేవారు నిజంగా ధన్యులు అని మెహెర్‌బాబా అన్నారు.

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | జంషెడ్ నౌషర్‌వాన్‌జీ మెహతా | 6-8 |
| 3. | స్మృతి పథంలో | 9-12 |
| 4. | మా మాటలు | 13-16 |
| 5. | పదనివేదనం | 17-19 |
| 6 | లార్డ్‌మెహెర్ | 20-31 |
| 7. | హజరత్ బాబాజాన్‌స్కూలు | 32-35 |
| 8. | బాటసారులు | 36-37 |
| 9. | జీవిత సభ్యులు | 39 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# మెహెరాబాద్‌లో వేసవి సెలవులు

వేసవి రోజులు, మెహెరాబాద్‌లో తీవ్ర త్రాగు నీటి ఎద్దడి కారణంగా డి.హాస్టలు, యం.పి.ఆర్. గెస్ట్‌హౌస్‌లకు మార్చి 15 నుండి సెలవులు ప్రకటించారు. బాబా మండలి నివాస ప్రాంగణం, మెహెరాజాద్- కూడా మార్చి 2 నుండి సందర్శకులను అనుమతించరు. కాగా, మెహెరాబాద్‌లోని-డి, మరియు ఎం.పి.ఆర్.హాస్టల్సు మే 26 నుండి తిరిగి బాబా ప్రేమికులకు అనుమతిస్తారని అన్నారు.

# ఆంధ్రా రెస్టు హౌసు

ఆంధ్రా రెస్టు హౌసు బాబా ప్రేమికులందరికీ భోజన, వసతి సౌకర్యాలు (24 x 7) రాత్రింపగళ్ళు భక్తులు ఎప్పుడొచ్చినా కల్పించే ఏర్పాట్ల చేశామని కార్యదర్శి శ్రీ వై. యస్. రావు తెలిపారు. ఈ అవకాశాన్ని బాబా ప్రేమికులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. రెస్ట్‌హౌస్ నిర్మాణంలో నేటి వరకు గల సుమారు రూ 16 లక్షల రుణం, మరో 60 మంది క్రొత్తగా రెస్టుహౌసుకు జీవిత సభ్యులు కాగల్గితే, ఆ అప్పుకూడా తీర్చినట్లౌతుందని, శ్రీ రావ్ అన్నారు. వేసవిలో బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో మెహెరాబాద్‌కు విచ్చేసి, బాబా వారి ఆశీశ్శులు పొందాలని ఆయన కోరారు.

ఆంధ్రా రెస్టు హౌసులో పనిచేసేందుకు వంట మనుషులు కావాలని, అర్హతను బట్టి నెల జీతం అందజేస్తామని శ్రీ రావు తెలిపారు.

మరిన్ని వివరాలకు వై.ఎస్.రావు, మెహెరాబాద్, ఫోన్-9848111671 సంప్రదించగలరు.

# హిందూపూర్‌లో ఏకాహం

అనంతపురం జిల్లా హిందూపురంలోని మారుతీ లాడ్జ్ (కె.ఎల్.రోడ్) ఆవరణలో 2010 మే ఒకటి- రెండు తేదీలలో ఉదయం 7 నుండి మర్నాడు 7 గంటల వరకు మెహెర్‌బాబా ఏకాహం నిర్వహించవలెనని తలపెట్టినట్లు సెంటర్ కార్యదర్శి శ్రీ యం.శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏకాహంలో పాల్గొనదలిచవారు వివిధ జిల్లాలకు చెందిన పలువురు బాబా ప్రేమికులు తమ వివరాలు 9441081623, - 9908854805, ఏప్రిల్ 20లోగా కె.ఎస్. విశ్వనాథ్, మారుతీలాడ్జ్, కె.ఎల్.రోడ్, హిందుపూర్, అనంతపూర్ జిల్లా పంపవల్సిందిగాకోరుతున్నారు.





సంపాదకీయం

# స్ట్రేంజర్సు ??

ఆయనికి క్రొత్తవారంటే వల్లమాలిన సిగ్గు.

క్రొత్తవాళ్ళుంటే ఆయన ఆ దరిదాపులకు కూడా రాడట.

ఇంతకీ ఎవరాయన? అంటే మరెవరో .. ఎవరో కాదు...సాక్షాత్తూ భగవంతుడు. భగవంతునికి క్రొత్త - పాతవాళ్ళనే భావం ఏమిటనిపించ వచ్చు. నిజమే.

**భగవంతుడనేవాడున్నాడు.**

ఈ మాటను మీరు కనుక నమ్మేటువంటి ఆస్తికులయితే,

ఆ దేవ దేవుడిని ఎలా పొందాలనే విషయమై ఇకపై చదవండి.

మెహెర్‌బాబా రచించిన **THE EVERYTHING AND THE NOTHING** గ్రంథంలో..ఈ విషయాన్ని సూక్ష్మంగా ఇలా తెలియజేశారు. (ఈ గ్రంథాన్ని తెలుగులో **'సర్వం -శూన్యం'** పేరిట అనువదించారు.

**"భగవంతుని గురించి నీవు ఎక్కడా వెదుకులాడాల్సిన పనిలేదన్నారు మెహెర్‌బాబా. నీలోనే భగవంతుడున్నాడనీ అన్నారు. నీ హృదయమే ఆయన గర్భాలయం అని మెహెర్‌బాబా వివరించారు.**

ఐతే, ఆయన ఉండాలనుకునే నీ హృదయంలో, ఆయన్ని ఉండనీయకుండా, కనీసం లోనికి జొరబడనీయకుండా ఎందరో క్రొత్తవారితో నీ హృదయాన్ని నింపి వుంచావు. దేవునికి క్రొత్తవారంటే ఇష్టం వుండదు. సరికదా, ఆయన వారిని చూసి సిగ్గుపడతాడని బాబా చమత్కరించారు. నీ హృదయాన్ని ఆక్రమించిన ఆ క్రొత్తవాళ్ళ (STRANGERS) నందరినీ బయటకి తరిమేస్తే కానీ - భగవంతుడు నీ దరి చేరడని బాబా స్పష్టం చేశారు.

ఇంతకీ ఎవరీ **స్ట్రేంజర్సు** ?? వారెవరో కాదు - నీ అనంతమైన కోర్కెల సమాహారమే. ఆ కోర్కెలు నీ హృదయంలో గూడు కట్టుకున్నంత కాలం భగవంతుడు తన స్థానాన్ని ఆశ్రయించడు. అందరితో స్వచ్ఛంగా, నిజాయితీతో నడుచుకోవడం ద్వారా నీ హృదయం స్వచ్ఛమౌతుంది. ఆ దరిమలా.. నీ హృదయం నుండి ఆ క్రొత్తవాళ్ళు అందరూ దూరమౌతారు. అప్పుడు ఆ దేవ దేవుడు నీ దరి చేరతాడు. నీలో వున్న ఆయన్ని దర్శించుకోగల్గుతావు. గుర్తించగల్గుతావు. సంతుష్టుడివి కాగల్గుతావని బాబా చాలా స్పష్టంగా, సరళంగా వ్యాఖ్యానించారు.

ఇదీ అవతారుని ఉవాచ... ❀

# జంషెడ్ నౌషర్‌వాన్‌జీ మెహతా

**సేకరణ- హరిమెహెర్, విశాఖ.**



జంషెడ్‌జీ గురించి ఈతరం వారికి బొత్తిగా తెలిసుండదు.

ఆయన, ప్రస్తుత పాకిస్తాన్‌లో వున్న కరాచీ "నగర్ మేయర్"గా 1918 నుండి సుమారు 12 సంవత్సరాలు పైగా నగరాభివృద్ధికి అవిరళ కృషి చేశారు. ఆనాడు స్కౌట్స్ ఉద్యమం (Boy scout movement) వ్యవస్థాపక ముఖ్యులలో జంషెడ్‌జీ ప్రధానమైన వాడు.

1886 జనవరి 7న ఆయన జన్మించారు. 1988 జనవరి 7న, ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా పాకిస్తాన్ ప్రభుత్వం 3 రూపాయల తపాళ బిళ్ళను విడుదల చేసింది. అనిబిసెంట్ స్థాపించిన (1908) థియోసాఫికల్ సొసైటీలో కూడా జెంషెడ్‌జీ ప్రధానపాత్ర వహించారు. జంషెడ్‌జీ భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రు, మహాత్మా గాంధీలతో ఎంతో సన్నిహితంగా వుండి, వారు ఆనాడు నిర్వహించిన పలు ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడు. కరాచీ నగరంలో జంషెడ్‌జీని మకుటంలేని మహారాజుగా స్థానిక ప్రజలు కీర్తిస్తారు.

కరాచీ నగరాభివృద్ధికే కాకుండా, స్థానిక పేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలకు స్థానిక ప్రజలు నీరాజనాలు పలుకుతారు.

1930వ దశకంలో తొలిసారిగా జంషెడ్ మెహెతా మెహెర్‌బాబాను దర్శించుకున్నారు.

పేదల బాగు కోసం జంషెడ్‌జీ చేస్తున్న సేవలను బాబా కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవలకు గుర్తింపుగా మెహెర్‌బాబా ఆయన్ని మనసారా ప్రసంశిస్తున్నానన్నారు. 'నీ బాగోగులు పట్టించుకోకుండా, పేదల కోసం నీవు అందించే నిస్వార్థ సేవలు ప్రశంసనీయమన్నారు' మెహెర్‌బాబా. నీలాంటి వారు ఈ ప్రపంచంలోనే అరుదుగా





లభిస్తారని- సాక్షాత్తూ అవతార్ మెహెర్‌బాబా అన్నారు. ఆ మాదిరిగా, అవతారుని ఆశీశ్శులు- అభినందనలు అందుకున్నాడు- జంషెడ్ మెహెతా, నిజంగా ధన్యులు.

ఐతే, దీన జనోద్ధరణకోసం, సమాజ హితం కోరి ఎవరు ఎన్ని సత్కార్యాలు చేపట్టినా, ఇదిగో ఈ పనిని "నేను చేస్తున్నాను" .....ఆనే 'Ego' నశించాలని జంషెడ్‌జీకి బాబా సూచించారు. ఎంతటి మంచి పనులు చేసినా, భగవంతుని దరి చేరాలంటే...... "నేను చేస్తున్నాను" అనే భావన నుండి దూరంగా వుండాలని హితవు చెప్పారు.

ఎంతటి వారిలోనైనా, "నేను ఇది చేశాను", "నేను అది చేసాననే", భావన ఎంతో కొంత, బహిరంగంగా చెప్పకపోయినా, ఎక్కడో, ఏదో మారుమూల, వారి వారి మదిలో తప్పక వుంటుంది.

ఇదిగో ఈ పనులన్నీ నేనే చేశాను అనే మదిలోని ఈ భావన ఉంది చూశారూ.. ఆయా సత్కార్యాల వచ్చే పుణ్యాన్నంతా తుడిచిపెట్టుకుపోయేలా చేస్తుందని ("I have done this service" is so destructive that it nullifies all the service rendered and robs it of all value and worth) అని బాబా హెచ్చరించారు.

జంషెడ్‌జీకి బాబా సందేశాలు ఆయన మనస్సుకు సూటిగా తాకాయి.

బాబావారి సూచనలు- హెచ్చరికలను తన నిజ జీవితంలో ఆచరణలో అమలు పరుస్తానని ఆయన వాగ్దానం చేశారు. ఆ దరిమలా బాబా కరాచీలో కొన్ని మురికివాడలు, అక్కడ చేపట్టిన పలు సామాజిక కార్యక్రమాలు పరిశీలించారు.

జంషెడ్ మెహెతా, మహాత్మా గాంధీజీకి అత్యంత సన్నిహిత స్నేహితుడు.

మహాత్ముడు లండన్‌లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరవడానికై ఓడలో వెళుతుండగా, అదే ఓడలో ప్రయాణిస్తున్న అవతార్ మెహెర్‌బాబాని తప్పక దర్శించుకోవల్సిందని గాంధీజీని జంషెడ్ మెహెతా కోరారు. ఆ మాదిరిగా గాంధీజీ బాబావారిని దర్శించుకున్న విషయం పాఠకులకు తెలుసు.

మరో సందర్భంలో జంషెడ్‌జీ మెహెర్‌బాబాను కలసినప్పుడు తాను ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నానన్నారు. తాను సతమతమయ్యే సమస్యలకు సత్వర సమాధానాలు తన దగ్గర లేకున్నాయని వాపోయారు.

ఇందుకు బాబా ఏమన్నారో తెలుసాండి.

కష్టాల్లో ఉన్నావా? సంక్లిష్ట దశలో ఉన్నావా?

శుభం! అన్నారు.

ఇదేమీ చెడ్డ వార్త కాదన్నారు. మంచి వార్త! ఇదొక శుభ పరిణామం అన్నారు.

వాస్తవానికి - కష్టాలు నష్టాలనేవే లేవు.

ఈ ప్రపంచంలో ప్రతీది ఓ పెద్ద 'సున్నా' అని వ్యాఖ్యానించారు.

ఇది నేను అనుక్షణం చూస్తూనే వుంటాను, అలాగే,అనుభవిస్తున్నానని బాబా అన్నారు.

ఓ సద్గురువు - లేదా- అవతారుని పరీక్షకు ఎదురైన భక్తుడు- ఆయా సమస్యలకు, కష్టాలను ఎదుర్కోలేక, ఎప్పుడు చనిపోదామనే అనుకుంటాడు, అని బాబా అన్నారు.

భగవన్మార్గం చాలా కష్టమైంది. కాబట్టి దేనికీ చింతించకు. హాయిగా వుండు. తిరిగి మంచిరోజులు త్వరలోనే వస్తాయని, బాబా అభయమిచ్చారు.

ప్రస్తుతం ఎదుర్కొంటున్న కష్టాలు, రాబోయే రోజుల్లో వచ్చే సుఖం, శాంతి, సంతోషాలకు ముందస్తు చిహ్నాలన్నారు బాబా.

తీవ్ర గ్రీష్మ తాపం- రాబోయే వర్షానికి సంకేతం కదా !!

అలాగే, గొప్ప కష్టాలు- నష్టాలు- భవిష్యత్తులో వచ్చే హర్షాతిరేకాలకు ఆనవాళ్ళు అన్నారు.

అన్నీ మంచి శకునములేనని జంషెడ్‌జీకి బాబా అభయమిచ్చారు.

మేం నిన్ను ఆరాధిస్తున్నాం, నిత్యం ప్రేమిస్తున్నాం కదా...

కాబట్టి మా కష్టాల నుంచి గట్టు ఎక్కించమని- నా భక్తులు నన్ను ప్రార్థిస్తుంటారు.

ప్రార్థనకు- ప్రేమకు ఎంతో వ్యత్యాసం వుంది.

పర్షియన్ భాషలో- **ప్రార్థన అంటే** - తమకు సంబంధించిన ఏదో ఒక కోరిక తీర్చమని భగవంతుడిని కోరుకోవడమే. అథవా-భగవంతుడి నుండి కనీసం ఆయన ఆశీశ్శులనైనా కోరుకోవడమేనని బాబా అన్నారు. నిజమైన ప్రేమ- ఏమీ కోరదు.

కోర్కెలకు తావు లేనిది ప్రేమ నిజమైన ప్రేమ.

భగవంతుడి నుండి ఎలాంటి ప్రతిఫలాపేక్ష ఆశించకుండా,దేవుడ్ని ప్రార్థించాలి, ప్రేమించాలి, అని జంషెడ్‌జీకి బాబా హితవు చెప్పారు.

బాబావారి ఈ సందేశం నేడు మనందరికీ ఆచరణీయమే కదా...





# స్మృతి పథంలో

**- మ.కృష్ణానంద్**

అది 1968 మే 5వ తేదీ. బాబావారి 74వ జన్మదినోత్సవాలు ఎంతో వేడుకగా ఢిల్లీ సెంటర్‌వారు జరుపుతున్నారు. మే 6న ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో ఆనాటి మునిసిపల్ మార్కెట్ ప్రాంగణంలో పెద్ద వేదిక ఏర్పాటు చేసి గొప్ప బహిరంగ ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసారు.

ఆ సమావేశ ప్రారంభకులుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హిదయతుల్లా హాజరయ్యారు. మెహెర్‌బాబా గురించి విశేష ప్రసంగం చేశారు.

2010 ఫిబ్రవరి మెహెర్‌బాబా సంచికలో- జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా గారి గురించి యధార్ధ సంఘటన శీర్షికన ఓ ప్రత్యేక వ్యాసం ప్రచురించిన విషయం పాఠకులకు తెలుసు. 1967లో ఫిబ్రవరి నెలలో బాబా జన్మదినోత్సవాలలో కూడా జస్టిస్ హిదయతుల్లా పాల్గొని ప్రసంగించారు. ఆనాటి బాబా కార్యక్రమ విశేషాలతోపాటు జస్టిస్ హిదయతుల్లా గారి ప్రసంగాన్ని కూడా టేపు చేసి మెహెరాజాద్‌లో వుంటున్న బాబాకు తగు సమాచారం నిమిత్తం ఢిల్లీ సెంటరు వారు పంపారు. - ఆ క్యాసెట్టు విన్న మెహెర్‌బాబా, ఢిల్లీలో వుంటున్న పార్లమెంటు సభ్యుడు, బాబా ప్రేమికుడైన సర్దార్ అమర్ సింగ్ సైగల్ ద్వారా బాబా ఒక సందేశం పంపారు.

ఆ సందేశం జస్టిస్ హిదయతుల్లా గారికి సంబందించినదే.

ఆ సందేశంలో **Remember me on MY next birthday** అని బాబా ఏక వాక్య సందేశం న్యాయమూర్తి హిదయతుల్లాకు పంపారు.

అదేమంటే 1968 ఫిబ్రవరి 25న జస్టిస్ హిదయతుల్లా భారత ప్రదాన న్యాయమూర్తిగా అత్యున్నత స్థానంలో ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ విషయాలు ఫిబ్రవరి 2010 సంచికలో మరింత వివరంగా చదువుకున్నాం. ఐతే, ప్రస్తుతాంశాలు 1968 నాటివి. మెహెర్‌బాబావారి 74వ జన్మదినోత్సవ వేడుకలలో తిరిగి జస్టిస్ హిదయతుల్లా పాల్గొని ప్రసంగించారు.

జస్టిస్ హిదయతుల్లా పూర్తి ప్రసంగ పాఠవాన్ని **My life with Meher Baba- by W.D.Kain** బాబాతో తన అనుభవాలను వివరిస్తూ రాసుకున్న తన స్వీయానుభవాల గ్రంథంలో మా కంటబడింది. ఆ విషయాలు- విశేషాలు మెహెర్‌బాబా పాఠకులందరికీ

తెలియజేయాలనే ఉద్దేశ్యంతో- 'మధురస్మృతులు'గా ప్రచురిస్తున్నాం.

దయచేసి పరిశీలించండి!!

My life with Meher Baba గ్రంథంలో శ్రీ W.D.Kain 1968 మే 5వ తేదీన జరిగిన విషయాలను మెహెర్‌బాబాకు Let us pray for Baba అనే శీర్షికతో ఆనాటి సమాచారాన్ని సవివరంగా పంపారు.

శ్రీ W.D.Kain భారత రాష్ట్రపతి కార్యాలయంలో ఉన్నతోద్యోగిగా పనిచేసారు. మెహెర్‌బాబాతో ఆయన మండలివారికున్నంత సాన్నిహిత్యం- శ్రీ కైన్ సాబ్ కూడా పొందగరిగారు.

బాబా సేవలో తరించిన శ్రీ కైన్ - తన అనుభవాలు - అనుభూతుల వివరాలను ఆంగ్లంలో సుమారు 200 పుటలలో గ్రంధస్తం చేశారు.

వీలు చిక్కినప్పుడు ఆ పుటలలోని మరికొన్ని ఆసక్తికర విషయాలు రాబోయే సంచికల ద్వారా మీకందించే ప్రయత్నం చెయ్యాలని వుంది.

కాగా, శ్రీ కైన్ రాసిన గ్రంథంలో ప్రచురించిన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హిదయతుల్లా గారి ప్రసంగం- సంక్షిప్త సమాచారం తెలుగులో స్వేచ్ఛానువాదంగాను, ఆంగ్లం (మా అనువాదంలో పొరపచ్చాలు తలెత్తగలవన్న ఆలోచనతో) లో యథాతథంగా, తెలుగు పాఠకులందరికోసం ప్రత్యేకంగా ప్రచురిస్తున్నాం. స్పందించగలరు.

## జస్టిస్ హిదయతుల్లా గారి ప్రసంగం

"మెహెర్‌బాబా 74వ జన్మదినోత్సవాలను ప్రారంభించమని నన్ను కోరినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను.

ఈ సంబరాలు ఫిబ్రవరి 25 నుండి పలు ప్రాంతాల్లో 74 రోజులపాటు జరుగుతున్నాయని నాకు తెలుసు.

అందులో ఈ రోజు కూడా చాలా ప్రధానమైంది.

వ్యక్తిగతంగా మెహెర్‌బాబా జన్మదినోత్సవం ఫిబ్రవరి 25 నాకు చాలా ప్రధానమైన రోజు.

**నేను గుర్తుంచుకోవల్సిన ముఖ్యమైన రోజు కూడా.**





ఎందుకంటే, ఫిబ్రవరి 25నాడు నేను భారత దేశ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేశాను.

బాబా వారి ప్రేమ - కరుణ నాకు లభించిన రోజు.

నేనయితే మెహెర్‌బాబాను నేటి వరకూ దర్శించుకోలేదు.

కానీ, మెహెర్‌బాబా సాహిత్యాన్ని చాలా భాగం చదివాను.

బాబా సాహిత్యాన్ని చదివి, ఆయన సందేశాలతో లాభించాను.

యావత్తు ప్రపంచం ఎరిగిన అల్లానే ఈ మెహెర్‌బాబా. వీరికి అన్ని మతాలు సమానమే. నా అదృష్టం కొద్దీ తాజుద్దీన్ బాబా (పంచ సద్గురువులలో ఒకరు) గురించి నాకు తెలుసు. మహ్మదీయుల పవిత్ర గ్రంథం - **ఖురాన్** ఏం చెబుతోందంటే, అల్లాను ప్రార్థిస్తూ- ఆయనకు దగ్గరలో వుండమని చెబుతుంది.

నేడు మెహెర్‌బాబా మనందరి మధ్య ఉన్నారు. యావత్తు ప్రపంచం ఆయన సహాయం తీసుకుంటోంది.

**నాకు ఆయన పాదాలు తాకి, కొన్ని క్షణాలు బాబా పాదాల చెంత కూర్చునే అవకాశం దక్కలేదు.**

కానీ, అవతారుని నజర్ ఎవరిమీద పడితే వారికి సర్వం శుభం జరుగుతుందని, బాబా వారి కృప తప్పక లభిస్తాయని నా గట్టి నమ్మకం.

మెహెర్‌బాబా తన మౌనం వదిలి, ఈ సంవత్సరాంతానికి ఎన్నో మాటలు మాట్లాడతారని ఆశిద్దాం. ప్రపంచమంతా బాబా వారి మాటలు వినాలని ఆతృతగా వున్నారు. అవతారుని మాటలు వినేందుకై, ఆ అమృత ఘడియల కోసం వేచి వుందాం. మెహెర్‌బాబా ప్రవచనాలు చదివి వాటిని ఆచరణలో అమలు చేసేందుకు ప్రయత్నించుదాం- ఆయన సూచించిన మార్గాన్ని అనుసరిస్తే, మీరూ, మేమే కాదు- యావత్తు ప్రపంచం ఎంతగానో లాభిస్తుంది.

మీ అందరి హృదయాల్లో వున్నట్లుగానే, మెహెర్‌బాబా నా మదిలో కూడా వున్నారు. ఆయనే మనందరికీ మార్గదర్శకుడు, అని జస్టిస్ హిదయతుల్లా తన ప్రసంగం ముగించారు.

ఆనాటి ఈ సభలో పార్లమెంటు సభ్యులు శ్రీ మొసలికంటి తిరుమల రావు, సర్దార్ అమర్‌సింగ్ సైగల్, తదితరులు పలువురు ప్రసంగించారు. ❁

**జస్టిస్ హిదయతుల్లా ఆంగ్ల ప్రసంగ పాఠవం ఇలా వుంది. పరిశీలించండి.**



" **I** am very grateful for having been asked to inaugurate the 74th Birthday Celebrations of Avatar Meher Baba, who was born on 25th Feb. 1894. These celebrations are held in most places for 74 days and today is one of those days.

For me this day has special significance as it was on 25th February that I was sworn in as the Chief Justice of India. Therefore, it is quite evident that Baba's Grace and kindness is upon me.

I have not been able to see Him so far; but I have read quite a lot about Him. I have learnt from it and profited by His teachings. Meher Baba is the Allah Aulia, whose name is known all over the world.

All religions have aulias, who try in their own way to bring the adherents of all religions on the right path. To them all religions are equal. It was my good fortune that I happened to know Tajuddin Baba also. The Quran says Revere Aulia- Allah and live near him' He who Meher Baba is amongst us now and the whole world is taking advantage of his holy presence. I have not been able to touch his feet, to sit near Him.

But I feel that He, on whom His Nazar falls, gets the benefit of His Grace, His Karam. It is hoped that Baba may break His silence and say words about the end of this year. The whole world is anxious to listen to His words. We wish to live up to that time so that when He speaks we may listen to him. We should read His messages and try to follow His teachings. If you follow His path, not only you, but the entire world will benefit. Baba is as much in your hearts as He is in mine. So what can I tell you . He alone will guide you."





# వివాహం

శ్రీమతి మణి, శ్రీ గంగాధర్ గార్ల ఏకైక పుత్రుడు, చి॥శ్రీనివాస్, వివాహము చి॥ల॥సౌ॥ శ్వేతతో, పార్శి రాములు కళ్యాణ మండపము , అశోక్‌నగర్ కాలనీ, కామారెడ్డి, నిజామాబాద్‌లో 10.04.2010, శనివారం రాత్రి 7.45 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# రామాయంపేట

అవతార్ మెహెర్‌బాబా గారి 116వ జన్మదిన వేడుకలు చాల చక్కగా ఆనందంగా మెహెర్ నామం తలస్తూ విజయవంతంగా జరుపుకున్నాము. ఒక వంద మంది బాబా ప్రేమికులు పాల్గొన్నారు. అందరూ సంతోషంగా, ఆనందంగా బాబా ప్రేమలో ఆనందాన్ని పంచుకొని సంతసించినారు. ఆ వంద మంది ప్రేమికులలో పిల్లల శాతం అధికంగా వుంది. **- సిహెచ్.వి. దాస్, కార్యదర్శి.**

# ఆంధ్రా మెహెర్‌బాబా ప్రేమికుల విశ్రాంతి భవనం

**15.03.2010వ తేదీ నుండి సవరించబడిన రేట్లు**

| | భారతీయులకు | విదేశీయులకు |
|---|---|---|
| 1. వసతి 24 గం.లు లేదా అంతకంటే లోపు | 25/- | 50/- |
| 2. అల్పాహారం, టీ | 15/- | 15/- |
| 3.భోజనం | 25/- | 25/- |
| 4. ఉదయం టీ/ అల్పాహారం / మధ్యాహ్నం భోజనం/ మధ్యాహ్నం టీ/ రాత్రి భోజనం మొత్తం రోజుకు | 65/- | 65/- |
| 5. స్పెషల్ రూమ్ | 150/- | 150/- |

ముఖ్య గమనిక

1) ప్రస్తుతము నిత్యావసర ధరలు పెరిగిన దృష్ట్యా భవనములోని రేట్లు కూడా పెంచబడినవి.

2) మన ఆంధ్రా రెస్ట్‌హౌస్ అభివృద్ధికి, నిర్వహణకు ప్రేమతో విరాళములు కార్యాలయంలో చెల్లించి సహకరించండి.

# భైరమంగళలో

బాబా జన్మదినోత్సవాలు ఫిబ్రవరి 24 సా॥ 5.30 నుండి 9.30 దాకా తిరిగి ఫిబ్రవరి 25 తెల్లవారు ఝామున 4.30 నుండి 7.30 దాకా వేడుకగా జరిపినట్లు, కార్యదర్శి శ్రీ వి. దేవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో బాబా ప్రార్ధనలు, ఆరతి ఇచ్చినట్లు, స్థానిక స్కూలు పిల్లలు-టీచర్లు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారని శ్రీ దేవరావు అన్నారు.

బెంగుళూరు బాబా ప్రేమికులు, శ్రీ ఎ.ఎన్.రాజగోపాల్, శ్రీ ఎ.శ్రీధర్, శ్రీ రమేష్, శ్రీ ఇ.వి.యస్.ఎన్.మూర్తి, శ్రీ రఘుపతిరావు- తదితరులు కుటుంబ సమేతంగా హాజరయ్యారని శ్రీ దేవరావు తెలిపారు.

# మెహెర్‌బాబా కార్యక్రమాలు ఎలా చేయ్యాలి

మెహెర్‌బాబా కోసం ఎవరైతే నిజాయితీతో, భగవంతుని ఎడల ప్రేమతో ఎలాంటి కార్యమ్రం చేపట్టినా అది బాబాకు ఎంతో ఇష్టం.

తద్వారా బాబావారి ప్రేమను , కృపను పొందగలుగుతారు.

అన్నింటి కంటే అతి ముఖ్యమైన పని - బాబా కోసం చేయవల్సింది ఏమంటే, అత్యంత ప్రేమ, దయ, విధేయత, స్వార్ధ రహితంగా ఏ చిన్న కార్యక్రమం బాబా కోసం చేపట్టినా అది అవతార్ మెహెర్‌బాబాకు అత్యంత ఇష్టమని బాబా ప్రేమికులు గమనించాలని మెహెర్‌బాబా స్వయంగా ఒక సందర్భంలో అన్నారు.

తన ప్రేమికులు బాబా కార్యక్రమాలు ఎలా చేపట్టాలనే విషయమై బాబా ఇచ్చిన సందేశాన్ని మెహెరాబాద్‌లో బాబా సమాధి చెంతన గల లైబ్రరీలో అందరికీ కనిపించేలా వుంచారు.

మెహెర్‌బాబా పాఠకుల కోసం ఆ సందేశాన్ని చూసిన

***శ్రీ కుప్పిలి సత్యన్నారాయణ, విశాఖ*** ఓ పోస్టు కార్డు రాసి పంపారు.

# నిర్యాణం

అవతార్ మెహెర్‌బాబా విజయనగరం కేంద్రం ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ కె.వి.రమణ మూర్తి గారి తల్లి గారైన శ్రీమతి అప్పల సూరమ్మ (86) 18.3.2010 న పరమ పదించారు.

దివంగత ఆత్మకు, శాంతి, ఉన్నత ప్రాప్తి కలిగించాలని బాబా వారిని ప్రార్థిస్తూ కేంద్రంలో మౌనము జరపడం అయింది. - కొల్లి రామారావు.





# చోడవరం

1.02.2010 నుండి 24.02.2010 వరకు మెహెర్‌బాబా సంకీర్తన కార్యక్రమములు ఇంటింటా నిర్వహించి 25.02.2010అవతార్ మెహెర్‌బాబా 116 కొవ్వొత్తులను వెలిగించి బర్త్‌డే కట్ చేసి ప్రారంభించడమైనది. నగర సంకీర్తన, సప్తవర్ణ పతాకావిష్కరణ గావించి 9 గంటలనుండి 1 గంట వరకు సహవాస్ కార్యక్రమం నిర్వహించడమైనది.

కార్యక్రమ నిర్వహణను సెంటర్ గౌరవాధ్యక్షులు సో జి. అప్పలనాయుడు, అధ్యక్షులు సో ॥ టి. అప్పారావు సో॥ జక్కుల రుక్మిణి, కార్యదర్శి టి. వెంకటేశ్వరరావు సో॥ బి. రాజు గార్లు పాల్గొనగా సో॥ లక్ష్మజీ బాబా జీవిత విశేషాలు తెలియజేసారు.

# సుబ్బారావుపేట తాడేపల్లిగూడెం బాబా సెంటర్

సుబ్బారావుపేట తాడేపల్లి గూడెం సెంటర్ బాబావారి 116వ జన్మదినోత్సవాలు కడు రమ్యంగా జరుపుకున్నారని డా॥ ఎ.హరిశ్రీనివాస్ సెంటర్, కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఆనాడు బాబావారి చిత్రపటంతో పట్టణ పురవీధుల గుండా నగర సంకీర్తన, పురప్రముఖులతో ప్రసంగాలు, సత్సంగ్ కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఫిబ్రవరి 25 రోజంతా అవతారుని నామ స్మరణతోనే గడిపామని ఆయన అన్నారు.

విద్యార్ధులకు బాబా సాహిత్యంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశామన్నారు.

మార్చి 16న ఉగాది పండుగ దినాన్ని పురస్కరించుకుని పడాల గ్రామంలో వున్న వృద్ధాశ్రమంలో బాబావారి సత్సంగ్ కార్యక్రమం నిర్వహించడమైందని డా॥ శ్రీనివాస్ తెలిపారు. బాబా వారి సత్యప్రేమ సందేశాలను వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తెలియజేశామని ఆయన అన్నారు.

# నిర్యాణం

శ్రీ మల్లెల సీతారామ శాస్త్రి, మచిలీపట్నం గారి భార్య శ్రీమతి జానకమ్మ (90) 2010 మార్చి, 18 ఉదయం 7.05 ని॥లకు బాబాలో ఐక్యమయ్యారు.

మెహెర్‌బాబాతో శ్రీ మల్లెల సీతారామ శాస్త్రి గారికి ఎంతో సన్నిహిత సంబంధం వుంది. 1954 ఫిబ్రవరి 22న మెహెరుడి దివ్య దర్శన కార్యక్రమం బందరులో ఏర్పాటు చేసివారిలో శ్రీ మల్లెలవారు ప్రముఖులు. మెహెర్‌బాబా ట్రస్టు డీడ్ తయ్యారీలో, ఆ దరిమలా బాబా ఆదేశానుసారం దాన్ని ఇన్‌కమ్ టాక్సు డిపార్ట్‌మెంటు వారితో సంప్రదించి ట్రస్టు డీడ్‌కు తుది మెరుగులు దిద్దినవారిలో శ్రీ మల్లెల కూడా ముఖ్యులని, వారికి మేనల్లుడైన శ్రీ నోరి మెహెర్‌చంద్ తెలిపారు.

# నవజీవన వర్ణన

"The Beloved" గ్రంధమునుండి – పేజి 61,

అనువాదం– వేల్పుల నిరాకార రావు, ముంబాయి.

నా నవజీవనము అనంతమైనది, ఎవరైతే మిధ్యాభావాన్ని, అసత్యమును, ద్వేషమును, క్రోధమును, లోభమును వీడి సంపూర్ణమగు పరిత్యాగ జీవితమును గడుపుదురో, దీని నంతటిని సాధించుటకు ఎవరైతే కామ్య కర్మలను చేయరో, ఎవరికిని హాని కలిగించరో, పరోక్ష నిందలు చేయరో, ప్రాపంచక సంపదనుగాని అధికారమును గాని వాంఛించరో, ఎవరైతే ఎట్టి సన్మానములను స్వీకరించరో, గౌరవమున కాశించరో, అవమానమును నిరశించరో, ఎవరికిని, దేనికిని భయపడరో, ఎవరైతే సంపూర్ణముగా కేవలము భగవంతునిపై ఆధార పడియుందురో, ఎవరైతే దైవాన్ని ప్రేమకై ప్రేమింతురో, ఎవరైతే భగవత్ప్రేమికులను, భగవదవతారమును విశ్వసింతురో, మరియు నెట్టి ఆధ్యాత్మికమౌ లేక భౌతిక పరమౌ పురస్కారమును వాంఛించరో, ఎవరైతే సత్యము యొక్క హస్తమును జారవిడువరో, మరియు ఎవరైతే ఉపద్రవములకు వ్యధచెందక, నూటికి నూరు వంతులు సంతోషముతో, ధైర్యముతో, హృదయపూర్వకముగ అన్ని కష్టములను ఎదుర్కొందురో, మరియు జాతులు, వర్ణములు, మత సాంప్రదాయములకు ఎట్టి ప్రాధాన్యత నివ్వరో, అట్టి వారిచే, నా భౌతిక మరణానంతరము కూడా ఈ **నవజీవనము** సజీవముగ నుంచబడును.

# వివాహం

శ్రీమతి డి.గిరిజ, శ్రీ డి. విశ్వనాధ్ గార్ల ఏకైక పుత్రుడు, చి॥ఆదిత్య క్రిష్ణ వివాహము చి॥ల॥సౌ॥ సత్య మాధురితో, సాయి గంగా కళ్యాణ మండపము , శ్రీనివాసనగర్, కాప్ర, సికింద్రాబాద్‌లో 08.04.2010, గురువారం రాత్రి 7.30 ని॥లకు ఘనంగా జరిగింది. బాబా ప్రేమికులు శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి, నోరి సోదరులు, శ్రీ జనార్ధన రావు, నిజామాబాద్, శ్రీ మలకపల్లి సోదరులు తదితరులు పలువురు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.

# వివాహం

శ్రీమతి & శ్రీ వాడ్రేవు రాజేశ్వర్ రావుగారి పుత్రిక చి॥ల॥సౌ॥ శ్రీలక్ష్మి వివాహము చి॥విజయ శంకర్‌తో, శ్రీరామ్ ఆఫీసర్స్ క్లబ్, శ్రీరామ్‌నగర్‌లో 02.04.2010, శుక్రవారం రాత్రి 4.35 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.





# పదనివేదనం

– దశిక నిర్మలాదేవి

ఓయీ!
దిగంత వ్యాపక
దైవీ మానవ రూప ధారీ!
సగుణ నిర్గుణ తత్వ
ఏకత్వమయ తత్వమన్వితా!
రాగ బేధా తీత
అనంతప్రేమ శక్తి స్వరూపా!

స్వర సప్తకములూర్చి
సురాగముల్జేయలేక
సురాగములజేర్చి
సుమధుర గీతాంజలి నీయలేక
సుమధుర పదముల నేరి
ఘన కీర్తనల్ పద్యముల్ వ్రాయలేక

భూరి సురగిరి విరుల
సురతరు సుఫలముల
అమల తులసీ దళముల
శ్రీమల మారేడు పత్రముల
దెచ్చి అర్చించలేక

పంచ భక్ష్య పరమాన్నములు
వండి సమర్పించలేక
అశక్తత నీమందిరముల
కెటు నేగలేక
నిను బూజింప

మేధ మధించి
సరళ పద నివేదనమును
జేయుదు నిడెగొని
జన్మ ధన్యత వరమీయగదే !

శ్రీ మెహెరాబాదు వాసా
శ్రీ ఉపాసనీ గురు సహవాసా
శ్రీ భక్త జన మన గణ నివాసా
మౌనముద్రా
కరుణా సముద్రా
భోళా శంకర మెహెరుద్రా

అభంగ ప్రేమ తరంగ నిరంతర ప్రవాహా
లోకోత్కృష్ట మహత్వ నిశ్శబ్ద సందేశ ప్రసాదా
త్రికరణాశ్రిత జీవకోటి సత్కామ కోటి ప్రదాతా

ఆర్ద్రాంతరంగా
అభిషేక ప్రియలింగా
మనోరంజిక శోభితాంగా
సమ్మోహన కర రూప పాండురంగా

హరి హరాత్మా
పంచ సద్గురు తేజా
మూర్తిమంత విశ్వ ప్రేమ భావుకా !

కర్ణుల నెంతయు నిను విని
పటముల నెన్నో కనులను నిను గని
ముదమున నా హృది నీ రూపమునిడి
అటునిటు పరువిడు చంచల మనమును
నీ పదముల శాశ్వత బందీ కిడి





ఆ భావనమున నీ ప్రేమాలింగన పవిత్ర
సౌఖ్యము గొని నిను తాకిన
తావున తావిని పరవశ తని
ఆత్మానందము బొందితి
పరమాత్మ సిద్ధి బడయ
నీ ఎడ నా ఎడన జేయు
ఆత్మ నివేదనమును గొని
ననుగావుము ప్రేమను
మెహెరునామా!
ప్రేమ దేవా !

# మెహెరస్థాన్ ధర్మశాల, కొవ్వూరు

మెహెర్‌స్థాన్ ధర్మశాల, కొవ్వూరు వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు ఒకటో తేదీన (ఆదివారం) ఉదయం 7.30 నుండి సా॥ 5.30 వరకూ ప్రేమికుల ప్రత్యేక సహవాస్ మెహెర్‌స్థాన్ కొవ్వూరులో ఏర్పాటు చేసినట్లు శ్రీ వై.ఎస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ , శ్రీమతి షీలా డేవిడ్ ఫెన్‌స్టర్, శ్రీ రమేష్ జంగ్లే (మెహెరాబాద్), శ్రీ యం.బి.ఖండాలే (మెహెరాబాద్), శ్రీ ప్రభు పోఫలీ, కళ్యాణ్, (మహరాష్ట్ర), శ్రీ ఉజ్జంకర్ గురూజీ, (ఆర్వీ) మహారాష్ట్ర., శ్రీ జిల్-పిల్-వార్ మాధవరావు (మెహెర్‌బాద్), శ్రీ మానిక్ ఉబాలే (నాగపూర్), శ్రీ కె.హెచ్.కె. ప్రసాద్/ శ్రీమతి కె.శారద (హైదరాబాద్) తదితరులు పాల్గొంటారని తెలిపారు. శ్రీ బి.రామక్రిష్ణయ్య, కార్యక్రమ నిర్వహణ చేపడతారని అన్నారు.

## నరసన్నపేట సెంటర్ 2వ వార్షికోత్సవం

నరసన్న పేట కేంద్రం 2వ వార్షికోత్సవం ఏప్రిల్ 25 ఉదయం 8 నుండి మధ్యాహ్నం వరకు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ డి. రామప్పడు, శ్రీ పి.వి రంగప్రసాద రావు, శ్రీ డి.వి.ఆనందకుమార్, శ్రీ సి.వై.చింతామణి, శ్రీ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటున్నట్లు తెలిపారు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

***(గత సంచిక తరువాయి)***

**చ**ంటి పిల్లాడిలా ఏడుపు అందుకొన్నాడు. ఇలా నాలుగు గంటలు పైనే వున్నాడు. రాత్రి ఎనిమిది దాటింది. దస్తూర్ కాస్తంత స్థిమితపడి మన లోకంలో పడే సరికి బాబావారు టీ ఇచ్చారు. వో చుక్క త్రాగమన్నారు. అతి కష్టం మీద టీ గుటక మ్రింగాడు. వూపిరి పీల్చటం కష్టంగా వుందన్నాడు. ఏమయింది దస్తూర్‌కి అని ఆరాటపడుతున్న మండలి వారికి బాబావారు అతని స్థితిని విడమరచి చెప్పారు.

కంగారు పడాల్సింది లేదన్నారు. దస్తూర్ ఎంత బాధపడ్తున్నాడో నా ఒక్కడికే తెలుసు. నీళ్ళలో నుంచి బయట పడ్డ చేపలా వుందతని పరిస్థితి అని చెప్పారు.

నాపైనే దృష్టి పెట్టు. నన్ను నిత్యం స్మరించు. నీ ఆలోచనలన్నీ నా చుట్టూనే వుండాలి అని లోగడ దస్తూర్‌కి బాబా చెప్పారు. అలా చేస్తే నాపై ప్రేమ పెల్లుబుకుతుంది అన్నారు.

బాబావారి మాటని దస్తూర్ తూ.చ. తప్పకుండా పాటించాడు. ఎంత శ్రద్ధాశక్తులతో బాబా ఆజ్ఞ పాటించాడంటే, గత నెల రోజుల్లో కనీసం ఐదు నిమిషాలైనా బాబాని మరచి పోలేదు. ఇతర అంశాలపైకి దృష్టిని పోనివ్వలేదు.

వూపిరి పీల్చడమే కష్టంగా వుండటాన్ని బట్టి దస్తూర్ వేదన అర్థం చేసుకోవచ్చని బాబా పేర్కొన్నారు.

ఐదు రోజుల తర్వాత దస్తూర్‌కి బ్రహ్మాండమైన కాంతి కన్పించింది.

**బాబా:** ఆ ఎక్కడ

**దస్తూర్:** అన్ని చోట్లా

**బాబా:** బాధపడ్తున్నావా?

**దస్తూర్ :** అబ్బే.. బాధ పోయింది.
భలే సంతోషంగా వుందిప్పుడు.

బాబా ఆరతి అందుకొన్నాడు.

ఆరతి పాడతున్నంతసేపు చేతులు అటూ ఇటూ త్రిప్పు తున్నాడు.

బహుశా అదొక నాట్య భంగిమ ఏమో, మరి.



మెహెర్‌బాబా ఏప్రిల్ 2010

ఆ వైనం దస్తూర్‌కీ, దస్తూర్ ప్రియతముడికీ తెలియాలి.

మనకి అంతుచిక్కదు.

అందుకనే, కామోసు, దస్తూర్ ఏమన్నారో తెలుసా?

ఏమి ఆనందం? ఏమి ఆనందం, సంతోషం బట్టలేక పోతున్నాను.

నాకీ దివ్య కాంతిని చూపించిన మన ప్రభువు పాదాలని నా రక్తంతో కడిగి తరించాలని వుంది, అని దస్తూర్ అన్నాడు.

మండలివారు అతన్ని తన గదికి తీసుకు వెళ్లారు.

మంచంపై పడుతూనే నిద్రలోకి జారుకొన్నాడు.

ఎంతో సేపు పడుకోలేదు. కాసేపటికే లేచికూర్చొన్నాడు.

బువా సాహెబ్‌ని దగ్గరకి రమ్మని పిలిచాడు.

నా రక్తం సెగలు చిమ్ముతోంది. బుర్రని చేరి గడ్డ కట్టింది అని చెప్పాడు.

భగవదోన్మత్తతతో ఇలా జరిగే అవకాశం వుందని బాబా మండలివారికి ఎప్పుడో హెచ్చరించారు.

ఆశ్రమం డాక్టర్‌కి కబురు వెళ్ళింది.

అతగాడు హుటాహుటీన వచ్చాడు.

దస్తూర్‌కి ఎనీమా చేయాలన్నాడు డాక్టరు గారు.

ఒక్క ఎనీమానేనా?

నా రక్తం కూడా తీసుకోండి.

నా శ్రీ (బాబా) పాదపద్మాలని రక్తంతో అభిషేకిస్తాను అన్నాడు తనదైన తన్మయ ధోరణిలో.

దస్తూర్ విలక్షణమైన వ్యక్తి. రచయిత, లాయరు ఇంటలెక్చ్యువల్ అన్నపేరు సంపాదించాడు. బాబా దర్శనానికి వచ్చిన రోజున వినయంగా నిలబడ్డాడు తప్ప బాబా ముందు కూర్చోడానికి ఇష్టపడలేదు. మరి ఇప్పుడు ఏంచేస్తున్నాడు. బాబా నామం చెప్తూ, క్రింద పడి మట్టిలో దొర్లుతున్నాడు. నలుగురూ చుస్తున్నారన్న ధ్యాసలేనేలేదు. తన ప్రపంచంలో తాను తేలిపోతున్నాడు. అవి ఆనంద భాష్పాలో, రుద్ధ కంఠం తెచ్చిన

కన్నీరో తెలీదు. కళ్ళమ్మట నీరు ధారగా కురుస్తున్నాయి. ఒకసారి ఏమయిందో తెలుసా? దస్తూర్ మన స్పృహలో లేడు. క్రిందపడి దొర్లుతున్నాడు. ఇంతలో ఈదురు గాలులతో వర్షం మొదలైంది. పూర్తిగా తడిసి పోయాడు. అయినా మనిషిలో కదిలిక రాలేదు.

దస్తూర్ శ్రమకి తగ్గ ఫలం దొరికింది అని బాబావారు పేర్కొన్నారు.

ఇతగాడికి దొరికిన అనుభూతి గొప్పది కాదు.

చాలా చిన్న అనుభూతి అది.

దైవీ కాంతిని చాలా కొంచెం చూడగలిగాడు.

ఈ దర్శన భాగ్యం కూడా తాత్కాలికమే.

దీన్ని శాశ్వత వరప్రసాదంగా మార్చగలను కానీ, దస్తూర్ ఆ బాధ తట్టుకో గలిగితే ఆ వరం ఇస్తాను.

దైవకాంతిని చూడగల శక్తిపోతే, నరకయాతన పడతాడు.

ఎందుకు అంటారా?

ఎందుకూ అంటే దస్తూర్ నా మధువుని రుచి చూసాడు.

ఇప్పుడు కనుక దైవీ కాంతిని చూడగల శక్తి వచ్చింది.

మరి ఆ శక్తి పోతే, మనస్సు గతి తప్పవచ్చు.

అదే కనుక జరిగితే, మనిషికి పిచ్చిపట్టేస్తుంది. బాధతో విలవిలలాడుతూ ఆత్మహత్య చేసుకోవచ్చు. శరీరం వదిలిపెట్టవచ్చు అని బాబావారు చెప్పారు.

ఫిబ్రవరి 7వ తేదిన ఇద్దరు పార్శీ పురోహితులు మెహెరాబాద్‌కి వచ్చారు.

బాబాని దర్శించారు.

పార్శీలు జొరాస్టరుని నమ్ముతారు కదా అందుకని, జొరాస్టరు గురించిన కొత్త సంగతులు బాబా వాళ్ళకి చెప్పారు.

జొరాస్టరుకి 14 గురు శిష్యులు.

వారందరికీ జొరాస్టరు బ్రహ్మైక్యం అనుగ్రహించాడు.

ఈ 14 గురి తర్వాత భగవత్ సాక్షాత్కార భాగ్యం దొరికింది వొకనికి.

అతని ద్వారానే భగవదనుభూతి జ్ఞానం ప్రపంచానికి 700 సంవత్సరాలు లభించాయి. జొరాస్ట్రియన్లు చాలామందికి బ్రహ్మైక్యం దొరికింది.

ఐతే దస్తూర్ అజెర్ కైవాన్ అనే కపటి పీఠధిపతి అయ్యాడు. .

ఇతడే ఆ తరంలో ఆఖరువాడు. విరాళాలకి వొరవడి చుట్టాడు. బోల్డంత డబ్బు సేకరించాడు. కైవాన్ తర్వాత గురుస్థానానికి వచ్చిన వాళ్ళు కూడా **కపటలే**. తమ ఇష్టం వచ్చినట్లు హుకుం చెలాయించారు. అందుకనే జొరాస్ట్రియన్ మతానికి దుర్దశ పట్టింది. అప్పటినుంచి ఇప్పటి వరకూ జొరాస్ట్రియన్లు ఎవరికీ భగవత్ దర్శన భాగ్యం కలగలేదు.

జొరాస్ట్రియన్ల పవిత్ర, గ్రంథం – అవెస్తా.





ఇది జొరాస్టరు వ్రాసిందనుకొనేరు.

ఆనాటి **కపట** దస్తూర్‌ల కృతి అది.

జొరాస్టరు బోధించింది సత్య పదార్థం గురించి.

సత్య మార్గానికి అవసరమైన ఆణిముత్యాలు ప్రసాదించాడు.

ఇవన్నీ సూఫీ సూక్తులు అనుకోండి.

కానీ ప్రజలకి అవి తెలియవు.

ఎందుకు అంటే జొరాస్టరు సందేశాలని, ఉపదేశాలనీ కపట దస్తూర్‌లు ఇష్టం వచ్చినట్లు మార్చేశారు.

కాబట్టి మీరు ఏం చేయాలి?

నా సలహా ఏమంటే, భగంతుని పట్ల ప్రేమ కల్గించండి.

నా సంపర్కంలోకి వచ్చారు కాబట్టి, ఏదో కొంత లబ్ధి పొంది ప్రేమ సందేశం ప్రచారం చేయండి.

అలాచేయలేదూ, ఎప్పటిలా జొరాస్టరు మత సిద్ధాంతాలు, నియమ నిబంధనల చర్చలకే అంకితమైతే, మీకు వొరిగేది ఏమీ లేదు.

పరమాత్మ వైపు వొక్క అడుగు కూడా వేయలేరు.

అమూల్యమైన కాలం వృధా అవుతుంది.

ఇంతకంటే మెరుగైన పని భగవన్నామస్మరణ, ధ్యానం, భగవత్ప్రేమపై దృష్టిపెట్టడం.

అన్ని మతాల సారం ప్రేమ.

సంప్రదాయాలన్నింటికీ మూలం ప్రేమ.

పూజాపునస్కారాదులు వదిలిపెట్టండి.

ఇప్పుడు నా దగ్గర అక్షర ఫలకం వుంది.

మీరు చుస్తున్నారు కదా!

దీనిపై ఇంగ్లీషు అక్షరాలున్నాయి.

ఈ పలకని పిల్లలకిస్తే, ఇంగ్లీషు అక్షరాలు నేర్చుకొంటాడు.

కేవలం అక్షరాలు నేర్చుకొంటే ఏమవుతుంది.

అక్షరాల నుంచి మాటలు నేర్చుకోవాలి.

పై చదువులు చదువుకోవాలి, అప్పుడే కదా అక్షరాభ్యాసం వల్ల వుపయోగం.

లేకపోతే పిల్లాడికి ఏమీ వొంటబట్టదు.

మతం విషయంలోనూ ఇంతే.

షరియా సిద్ధాంతాలు, ఆచార వ్యవహారాలు అక్షరాభ్యాసం వంటివి.

సత్య పదార్థం వైపు దృష్టి మరలిస్తాయి.

పరమాత్మ దర్శన భాగ్యం కల్గిస్తాయి.

మౌలికమైన విషయాలు నేర్చుకొంటేనే కదా పాఠం వంట బట్టేది.
కొత్త పాఠం నేర్చుకోగలిగేది. చదువుల్లో పైకి వెళ్ళగలిగేది.
మరి అలా చేయకపోతే ఫలితం ఏమయినా వుంటుదా?
మతాచారాలు, పూజలు, క్రతువులకే పరిమితమైతే, ఇవే మతం అనుకొంటే ముందుకు వెళ్ళలేరు.
భగవంతుడు సర్వోన్నత్తుడు. షరియాకి అతీతుడు.
పూజలు, మూఢాచారాలకి అందనంత ఎత్తులో వున్నాడు పరాత్పరుడు.
మరచిపోకండీ సంగతి అని బాబా చెప్పారు.
పార్శీ పురోహితులు బాబా వారి మాటలని శ్రద్ధగా విన్నారు.
తలపంకించారు.
దస్తూర్ కోలుకొంటున్నాడు.
అతని బాగోగుల్ని చూడమని సిద్ధుకి బాబా చెప్పారు.
ఒక్కక్షణం కూడా వదలి వెళ్లవద్దన్నారు.
ఒకరోజున, పాపం సిద్దూ ఎక్కడికో వెళ్ళాల్సి వచ్చింది.
బాబా ఆజ్ఞ మరిచిపోయి, దస్తూర్‌ని వంటరిగా వదలి వెళ్ళాడు.
ఇది బాబా వారి కంటపడింది.
తల వాచేలా చీవాట్లు పెట్టారు.
ఈ సంఘటన ఫిబ్రవరి 7వ తేదీన జరిగింది.
ఆ సాయంత్రం బాబా వారు మండలివారు ఎప్పుడూ మరచిపోలేని సంగతి చెప్పారు.
తమ ఆజ్ఞని ఎందుకు తు.చ తప్పక శిరసావహించాలో వివరించారు.
నా దగ్గరకి ఒకడు మధ్యాహ్నం వచ్చి దాహం వేస్తోంది బాబా అన్నాడనుకోండి.
వో శీతల పానీయం ఇస్తాను.
వచ్చినది ఎండలో కాబట్టి.
మరి అదే...రాత్రి చల్లగాలి వీస్తుంటే వచ్చిన వ్యక్తి దాహం వేస్తోందీ అంటే, వేడి, వేడి కాఫీ ఇస్తాను.
ఎందుకనీ... చలి వేస్తున్నది కాబట్టి.
అవునా... మరి ఈ పెద్దమనిషి- ఇదేమిటి బాబా నాకు కాఫీ ఇచ్చాడు- మధ్యాహ్నం వచ్చిన వాడికి శీతల పానీయం ఇచ్చాడు అని గొణిగాడనుకోండి, అదీ మనస్సులోనే సుమా.
ఆ గొణుగుడికి అర్థం పర్థం లేదు. అతగాడు నా ఆజ్ఞ శిరసావహించాలి.
ఋషులు, ప్రవక్తల విషయంలోనూ ఇంతే.
భగవంతుడిని చేరడానికి వారు కొన్ని మార్గదర్శకాలు నిర్దేశించారు.





అవి ఆయా కాలమాన పరిస్థితులకి తగ్గట్టుగా చేసిన ప్రవచనాలు.
శీతాకాలంలో దాహం అన్నవాడికి వేడి కాఫీ, ఎండలో వచ్చిన వారికి శీతల పానీయం ఇచ్చినట్లు ప్రవక్తలు తమ కాలనికి అనువైన సిద్ధాంతాలు, నియమాలు ప్రసాదిస్తారు.
అంతే తప్ప ఒక సిద్ధాంతం గొప్పది, మరొకటి తక్కువదీ అనుకోగూడదు.
వాటిల్లో తప్పులు ఎంచే ప్రయత్నం చేయకూడదు.
ప్రవక్తల ఆదేశాలు గమ్యం చేర్చే మార్గాలు.
అందువల్ల వాటిపై వాగ్వాదాలు అనవసరం.
పూర్వాపరాల చర్చ దండగ.
వాటికి విలువకట్టడం అర్థంలేని పని.
మీరు ఏం చేయాలి?
నా ఆదేశం వినండి.
నా ఆజ్ఞ శిరసావహించాలి.
ఇలా ఎప్పుడు చేయాలి.
అప్పుడే మీకు ఎంతో కొంత లాభం వుంటుంది.
ఎంత లాభం అన్న సంగతి మీ సంస్కారాలని బట్టి వుంటుంది.
మెహెరాబాద్‌లో ఆధ్యాత్మికంగా నది ప్రవహిస్తోంది.
ఈ గంగా జలాలు ఔపోసనపట్టి తరించండి.
ఆ అదృష్టం మీకు లేని పక్షంలో కనీసం కాళ్ళు చేతులు మొహం కడుక్కొని, పునీతులుకండి.
కాలం దొర్లిపోతోంది.
ఆలస్యం చేయకండి.
త్వరపడండి.
శుష్క వాదనలు మిమ్మల్ని ఎక్కడికీ తీసుకువెళ్ళవు.
జాగ్రత్త! అని బాబా చెప్పారు.
ఆశ్రమం పిల్లల్ని ఐదు నిమిషాలు ధ్యానం చేయమని బాబా చెప్పిన సంగతి పాఠకులకి గుర్తుందికదా.
ఫిబ్రవరి 9వ తేదీన వో కుర్రాడు ధ్యానం చేయలేదు. పై పెచ్చు నేను ధ్యానం చేసానని మొరాయించాడు. బాబావారి దగ్గర అబద్దం చెప్పాడు.
"నువ్వు సరిగ్గా చేయలేదేమో ధ్యానం, అందుకే నాకు నీ ధ్యానం అందలేదు.
నేను చెప్పినట్లు శ్రద్ధగా, ప్రేమగా ధ్యానం చేయి. అప్పుడే నీ ధ్యానం నన్ను చేరుతుందని", హితవు చెప్పారు.

పాపం ఆ కుర్రాడు ఖిన్నుడయ్యాడు.

'అలానే బాబా! మీరు చెప్పినట్లే ఇకపైన చేస్తానని" మాట ఇచ్చాడు. ఫిబ్రవరి 14వ తేదీన బాబావారు తమ్ముడు బెహ్రాంకు కొత్త పని అప్పగించారు.

'ఈవాళ్టి నుంచి మెహెరాశ్రమానికి అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా నిన్ను నియమిస్తున్నాను. ఆశ్రమం సాఫీగా నడిచేలా చూసే బాధ్యత నీదే', అన్నారు.

రెండు రోజులు పోయాక అంటే, 16వ తేదీన వో జంట వచ్చారు బాబా దర్శనార్థం.

'మేము పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నాము.

మీ ఆశీస్సులు కావాలి. మా నిర్ణయం సరైనదేనంటారా', అని బాబాని అడిగారు.

బాబావారు ఏమీ బదులు చెప్పలేదు కానీ, అప్పటికే తమ సమక్షంలో కూర్చొన్న మండలి ప్రక్కన వాళ్ళని కూర్చోమన్నారు.

ప్రేమాశ్రమం పిల్లలు అక్కడే వున్నారప్పుడు. బాబావారు అనేక విషయాలగురించి మట్లాడుతున్నారు. ఆ జంటకేసి వొక్కసారి కూడా చూడలేదు.

వాళ్ళడిగిన ప్రశ్నకి జవాబు చెప్పలేరు. బహుశా, బాబా వారి సంగతి మరచిపోయారేమో? ఈ ధర్మ సందేహం వచ్చింది ఓ పెద్దాయనకి.

ఆయన మండలిలోవాడే. అందుకనే కామోసు వాళ్ళతరఫున వకాల్తా పుచ్చుకొన్నాడు.

"బాబా మీరు వీళ్ళ సంగతి మరచి పోయినట్లున్నారు.

పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నారు వీళ్ళు.

మా నిర్ణయం మంచిదేనా !

మాకేమీ సమస్యలు ఎదురు రావు కదా, అని మిమ్మల్ని అడగాలని వచ్చారు". అన్నాడు చొరవగా.

బాబా గుడ్లు ఎర్రజేశారు. ఆ చూపులోనే తెలుస్తుంది బాబాకి అతని మాటలు ఎంత చికాకు తెప్పించాయో. ఆ జంట వెళ్ళిపోయాక మొహం వాచేలా చీవాట్లు పెట్టారు.

ఆశ్రమం పిల్లల ముందు పెళ్ళి వంటి విషయాలని ప్రస్తావిస్తావా? మళ్ళీ ఇంకెప్పుడూ ఇలా చేయకు అని కొంచెం గట్టిగానే చెప్పారు. పాపం! నోరు జారితే ఎన్ని తిప్పల్లో కదూ!

ఇంతకూ ఆ జంటని పెళ్లి చేసుకోమన్నారా లేదా?

ఇదేనా మీ ధర్మ సందేహం పాఠక మహాశయా!

అయితే వినండి బాబా ఏమి చెప్పారో!

పెళ్ళి చేసుకొన్నారో మళ్ళీ ఏడు జన్మలెత్తుతారు జాగ్రత్త! అన్నారు.

అసలీ కారణం వల్లనే ఋషులు, అవివాహితులుగా వుండమని తమ శిష్యులకి చెప్తూంటారు తెలుసా.

ఏడు జన్మలతోటే అయిపోతుందనుకొంటున్నారేమో.





ఏడు జన్మల తర్వాత మరో ఏడు జన్మలు వస్తాయి.

ఇంకో ఏడు జన్మలు వుంటాయి.

ఇలా చివరకు ఏమవుతుందంటే ఆసలు జన్మలు 49 జన్మలకి కారణమవుతాయి.

ఏడును ఏడుతో గునిస్తే 49 వస్తుంది.

ఈ 49 ని ఏడుతో మళ్ళీ గుణించండి.

అలా వచ్చిన 343ని ఏడు పెట్టి మళ్ళీ గుణించండి.

343x7=2401 జన్మలు.

ఆ సంఖ్యని ఏడుపెట్టి, అలా, మరోసారి ఏడుపెట్టి ....ఇలా గుణిస్తూ పోవాల్సిందే.

అంటే ఒక్క పెళ్ళి వల్ల ఎన్ని జన్మలు ఎత్తాల్సివస్తుందో అర్థమయిందా మీకు?

ఎంత మంది భార్యలని మీ ఆయన వదిలేస్తూ వచ్చాడో? ఇంకెంతమంది భార్యలని వదిలేస్తాడో, అలానే నువ్వూను.

ఎంతమంది భర్తలు? గతంలో ఎందరు. ముమ్ముందు మరెందరు. ఎవరైనా లెక్కపెట్టగలరా? వీళ్ళు అదే గత కాలపు భార్య, భర్త, ఎవరో గుర్తుంటుందా?

అలానే వచ్చే జన్మల్లోనైనా గుర్తుంటుందా ? జీవిత భాగస్వామి ఎవరో ? అబ్బే! ఎవరికీ ఈ సంగతి గుర్తుండదు.

ఏ జన్మ సంబంధం ఆ జన్మదే.

కాబట్టి ఎందుకా ఝంఝాటం.

పెళ్ళి చేసుకోవాలని మరీ అంతగా వుంటే, నన్ను పెళ్ళి చేసుకోండి!

నాతో వివాహమయితే తెలుసుగా మీకు ఎంతో గౌరవం,

ఆదరణ, అభిమానం లభిస్తాయి. ప్రేమ లభిస్తుంది.

ఈ ప్రేమ, ఆదరణ, అభిమానం అంతా నా కోసమే!

నాకు తప్ప మరెవరికీ చెందదు!

అసలు నా నామస్మరణ చేసినా నా గురించి ఆలోచించినా, ప్రేమ పొంగి పొర్లుతుంది. పురాణ కాలంలో ఘోర తపస్సు చేసిన యోగులకు కూడా దొరకనంత

ప్రేమ మీ సొంతం అవుతుంది. కాబట్టి ఇంకా ఆలస్యం దేనికి? నన్ను పెళ్ళిచేసుకోండి? భగవత్రేమ పరమ సుఖం మీ సొంతం చేసుకోండి. మీరిద్దరూ పెళ్ళి చేసుకొంటే వారిగేది ఏముంది?

కీచులాటలు, మూతి ముడుపులు తప్ప". బాబా ఉవాచ విన్న జంట అవాక్కయ్యారు.

తలదించుకొని బాబాకి నమస్కరించి వచ్చిన దారిన వెళ్ళారు. ఆశ్రమం పిల్లల ముందు వివాహం వంటి విషయాలని ప్రస్తావించకూడదిని బాబా మండలివారిని హెచ్చరించారు.

ఈ ఉదయమే అమ్మకి (బాబా తల్లి షిరీన్ మాయి) చెప్పాను.

రోజూ వెయ్యి సార్లునా నామస్మరణ చేయమన్నాను.

ఇలా నా నామ జపం చేస్తే ఆవిడకే మంచిది.

అమ్మ నా మాట ప్రకారం చేయలేదనుకోండి. నా నామజపం రోజూ వెయ్యిసార్లు చేయలేదనుకోండి అప్పుడు ఇంటిలోని వాళ్లకి కష్టాలు వస్తాయి.

ఇది కావాలి, అది కావాలి అనుకొంటూ ప్రాపంచిక విషయాల పట్ల దృష్టి పెడితే, అమ్మకే కాదు, మా ఇంటిలో వారికి కూడా సుఖం, శాంతి దొరకవు అని స్పష్టం చేశారు.

మంచి నడవడిక, దైవ చింతన వున్న ఇరవై మంది పిల్లలని బాబావారు విడిగా వుంచిన సంగతి పాఠకులకి గుర్తుంది కదూ. జనవరి 26న తీసుకొన్నారా నిర్ణయం. 'వాటర్ టాంకి మూడవ గదిలో వీళ్ళ బస. ప్రతి రోజూ వీరందరూ కాస్సేపు బాబా సమక్షంలో కూర్చొంటున్నారు.

ప్రభు ప్రేమామృతం సేవిస్తున్నారు.

ఫిబ్రవరి మొదటి తేదిన బాబావారి వో ఆర్డరు జారీచేశారు.

"మీరు (20 మంది పిల్లలు) స్కూలుకి వెళ్ళాలి విధిగా ఈవాల్టినుంచి బాగా శ్రద్ధగా చదువుకోవాలి" అన్నారు.

"బాబా! నిన్ను విడిచి వుండలేమన్నారు వాళ్ళు.

నీ దగ్గరే కూర్చొంటామన్నారు కొందరు.

మాకు స్కూలుకి వెళ్ళాలని లేదు.

చదువు వద్దు గిదువు వద్దు అన్నారు ఇంకొందరు.





బాబా వారి మాటలు పట్టించుకోలేదు. రోజూ స్కూలుకి వెళ్ళాల్సిందేనని స్పష్టం చేశారు.

బాబా మాటని ఎదురించే వారెవరు కనుక.

ఇది నా ఆజ్ఞ అని బాబా అన్నక్షణం ఆఘా ఆలీ స్కూలికి బయలుదేరాడు.

పుస్తకాలు పట్టుకొని శ్రద్ధగా చదవసాగాడు. అతన్ని చూసి మిగితా పిల్లలు కూడా చదువుపై దృష్టి పెట్టారు.

సిలబస్ పూర్తయింది.

నగర్‌లోని మిషనరీ స్కూల్లో ఫయినల్ పరీక్షలు వ్రాసారు.

అందరూ పాసయ్యారు.

మంచి మార్కులే వచ్చాయి.

నిన్న మొన్నటి వరకూ ఏడుస్తూ కూర్చునే ఈ పిల్లలేనా పరీక్ష పాసయింది అని ఆశ్చర్య పోయారు కొందరు పెద్దలు.

బాబావారి పిల్లల దృష్టిని చదువుపైకి ఎందుకు మరల్చారో? బహుశా ఆశ్రమంలో పిల్లలు చదువుకోవాటంలేదన్న నీలి వార్తల్లో నిజం లేదని నిరూపించటానికే,

రెండునెలల్లో పిల్లలని ఫైనల్ పరీక్షలకి కూర్చునెలా చేసి వుండాలి.

ఇదిగో అబ్బాయిలూ మీరు కనుక శ్రద్ధగా చదవకపోతే మీ నానలు వచ్చి, ఇంటికి వచ్చేయండి అంటారు. మీకు ఇష్టం లేకున్నా పట్టించుకోరు. బలవంతంగానైనా తీసుకుపోతారు. జాగ్రత్త అని పిల్లలని మండలివారు, బాబా వారు హెచ్చరించారు కూడా.

అలాగే జరిగింది కొద్ది రోజులకి . జనవరి నెలాఖరునాటికే రకరకాల వదంతులు వ్యాపించాయి. స్కూల్లో పిల్లలు చదువుకోవటం లేదుట, మెహెర్‌బాబా పిల్లల మతం మార్చేస్తున్నారట అని చెవులు కొరుక్కోవటం మొదలైంది. 'పిల్లలు మెహెర్‌బాబా పాదాలు తాకాలట!

ఇదెలా వొప్పుకొంటాం! మా మతంలో ఇలా చేయకూడదు, అని కొంతమంది మహమ్మదీయులు ధ్వజమెత్తారు. మా పిల్లలు బాబా దగ్గరవుండటానికి వీల్లేదని పట్టు పట్టారు. పిల్లలు అక్కడ తెగ ఏడుస్తూంటారుట ఇలా ఏడుస్తుంటే మా వాళ్ళకి మతిస్థిమితం తప్పుతుందని, అని ఆదుర్ధాపడ్డారు. కొందరు ఇంకా కొందరు ఇంకో అడుగు

ముందుకువెళ్ళారు. "ఏమిటీ వింత! పిల్లలకి స్కూల్లో పాఠాలు చెప్పట అక్కడ. ధ్యానం, యోగ చేయమంటున్నారట. ఇహ అక్కడ వుంటే మా పిల్లలు సన్యాసులు అయిపోతారు, అని వాపోయారు. వీరి అందర్నీ మించిన వారు ఇంకొందరు. అయ్య బాబోయ్. పిల్లల్ని ఆశ్రమంలో బంధీవని పెట్టేశారట. తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బులు గుంజే ప్రయత్నం ఇది అని గెంతులు వేశారు.

లీలామానుష మూర్తి బాబావారికి వదంతులు, తల్లిదండ్రుల ఆర్భాటం తెలియనిది కాదు. జనవరి నెలాఖరు నాటికే ఎన్నో వుత్తరాలు వచ్చాయి. మేము వింటున్నది నిజమేనా, అని, ఆ వుత్తరాల సారాంశం. ప్రతి ఉత్తరానికీ వోపికగా జవాబు వ్రాయించారు బాబా. మీ పిల్లలు క్షేమం. వాళ్ళ గురించి దిగులు పడకండి, అని మండలివారు హామీ పలికారు. ఐనా సరే, నమ్మకం కుదిరినట్లు లేదు, కొంతమంది తండ్రులు మెహెరాబాద్‌లో మా అబ్బాయిని తీసుకుపోతా మన్నారు. ఇంటి దగ్గరే చదివిస్తాం అన్నారు.

ఫిబ్రవరి నాటి పరిస్థితి ఏమిటీ అంటే మెహెరాశ్రమ పాఠశాల నుంచి ఏడుగురు హిందువులు గుడ్‌బై చెప్పారు. బొంబాయి నుంచి కొంతమంది ముస్లిమ్‌లు వచ్చారు. మా పిల్లల్నీ తీసుకుపోతామన్నారు. మండలివారు ఎంతగానో నచ్చ చెప్పారు. వారి మాటని విన్నవారు తమ పిల్లల్ని ఆశ్రమంలోనే వుండనిచ్చారు. విననివాళ్ళు పిల్లల్ని ఇంటికి తీసుకుపోయారు.

బాబా వారు అప్పుడప్పుడు కొంతమంది పిల్లల్ని పిల్చి, పాఠం చదవమనేవారు. ఇది టెస్టు అనవచ్చు. పిల్లలు ఎలా చదువుతున్నదీ బాబాకి తెలిసేది. ఐతే, బాబా ఆలీ అక్బర్ షాపుర్ జమాన్‌ని ఎప్పుడూ ఇలా చదవమని చెప్పలేదు. ఇతగాడే పెరిగి పెద్దవాడయ్యాక అలోబాగా నలుగురికీ చిరపరిచితమైన వ్యక్తి. బాబా మండలిలో తనకంటూ వో స్థానం ఏర్పరచుకొన్న ధన్యజీవి.

ఇంతకీ అలోబా ప్రస్తావన ఇప్పుడు ఎందుకూ అంటే, బాబా వారు వో ఉదయం తొమ్మిదింటికి అలోబాని పిలిచారు. ఎందుకు ఇంత సడన్‌గా పిలిచారో అర్థం కాక కంగారు పడ్డాడు. పరుగెత్తుకు వెళ్ళాడు. గొయ్యిగది తలుపు దగ్గర కూర్చున్నాడు. పుస్తకాలు తెచ్చావా, అని బాబా లోపలి నుంచి అడిగారు. స్కూలుకి వెడుతూ వచ్చాడేమో, పుస్తకాల సంచీ కూడానే వుంది. ఇంగ్లీషు పుస్తకం తీయమన్నారు.

ఫలానా వాక్యం చదవమన్నారు. చదివాడు. పరిష్యన్, పుస్తకంలో ఫలానా పేజీ నుంచి ఫలానా వాక్యం చదవు అన్నారు. అలానే చేశాడు. అలోబా. 'సరే, ఇహ నువ్వు వెళ్ళు , అని బాబా అనటం, అతగాడు తుర్రు మనటం వొకే సారి జరిగాయి. ఇంతకూ, ప్రభువు అలోబా పరీక్ష ఎందుకు పెట్టారో, అదీ ఇంత అకస్మాత్తుగా ఎవరికీ అర్థంకాలేదు.





పరీక్ష సమయంలో రావ్ సాహెబ్ వున్నాడు. 'నువ్వురా" అని బాబా కబురు పంపుతే, అతనూ వచ్చాడు. అలోబా చదువుతుంటే విన్నాడు. ఈ కుర్రాడు ఎంత చక్కగా చదువుతున్నాడని అబ్బుర పడ్డాడు. ఉదయం తొమ్మిదిగంటలకు జరగిందీ సంఘటన మధ్యాహ్నం నాలుగు గంటలకి అలోబా మామయ్య ప్రత్యక్షమయ్యారు. బొంబాయినుంచి నగరుకు రైల్లో వచ్చి, అక్కడి నుంచి గుర్రపు బండిలో మెహెరాబాద్ చేరాడు. మా ఇద్దరి పిల్లలను నాకప్పగించండి అని కోరాడు. ఇద్దరు పిల్లలు అంటే, మేనల్లుడు అలోబాతో పాటు, ఆయన కోడుకు కూడా ఇక్కడ మెహెరాశ్రమంలో చదువుతున్నాడు. మండలివాళ్ళు సరే నన్నారు. అభ్యంతరం చెప్పలేదు. మెహెరాశ్రమం నుంచి అలోబా నిష్క్రమించాడు. పదినెలలపాటు బాబా ప్రేమామృతంలో తేలిన ఈ పర్షియన్ కుర్రాడికి, మామయ్యతో వెళ్ళాలని లేదు. కానీ ఏం చేయగలరు. తలవంచి, ముందుకు అడుగువేశాడు. గుండెలో బాధని గుండెలోతుల్లోనే అణిచిపెట్టాడు. ప్రేమ దేవాలయం నుంచి బలవంతపు ప్రయాణం చేయంచ గలరు తప్ప ప్రేమ బంధాన్ని తెంచగలిగేవారెవ్వరు. ప్రభువు తట్టి లేపిన గుండె వారిది. ప్రియతమునితో సంలీనమవుతున్న హృదయాలు వీరివి. ప్రపంచాన్నే ఓం స్వాహా! అని దగ్ధంచేసే ఎడబాటు జ్వాలలని ఆర్పగల ప్రేమమూర్తి వీరి ప్రియతముడు. ఇది ఎందరికి తెలుసు. అదే కదా వీరి దురదృష్టం!

మహామ్మద్ హుస్సేన్ సంగతి తీసుకోండి. ఫిబ్రవరి 17వ తేదీన అన్న వచ్చాడు మా వాడిని తీసుకు పోతానన్నాడు. నేను రాను రాను అంటూ మారాం చేస్తున్నా పట్టించు కోలేదు సరికదా, హుస్సేన్‌ని బలవంతగా గుర్రపు బండిలో కూర్చోపెట్టాడు. పాపం కదూ! ఆచిన్నారి ఏడుస్తూ బండి నుంచి దూకాడు. అన్నని తప్పించుకొంటూ పరుగెత్తాడు. రావ్ సాహెబ్ వాడి వెనకాల పడ్డాడు. మొత్తానికి పట్టుకొన్నాడు. అన్నకి అప్పగించాడు "హన్నా! నన్నుకాదని పరుగెడతావురా భడవా!" అంటూ తమ్ముడిని చితకబాది, బండిలోకి తోసేశాడు. ఆ పిల్లాడి పరిస్థితి చూస్తుంటే రావ్ సాహెబ్ గుండె తరిగి పోయింది. బాబాకి చెప్పరా! నన్ను బలవంతంగా తీసుకుపోతున్నదని చెప్పావా! నేను బాబాని మరచిపోలేను. నాకడపటి విన్నపం బాబాకి అందజేండి. నాకు ఇచ్చిన వాగ్దానం మరచి పోవద్దని బాబాకి మరొకసారి గుర్తుచేయరా అని రావ్ సాహెబ్‌తో మనసులోమాట చెప్పాడు. తమ్ముడి గోడుపట్టని అన్న గుర్రపు బండివాడితో అన్నాడు బండిని పోనీ అని. హుస్సేన్ కన్నీళ్ళకి కరిగిన గుర్రం భారంగా అడుగులు వేస్తూ కదలుతుంటే అన్నకి అసహనం పెరిగింది "ఏమిటిరా ..వేగంగా పోనీ ఈ నత్తనడక. బండిని పోనీ, గుర్రాన్ని కాస్తంత అదలించు అని బండివాడిని తొందరపెట్టాడు. బండి కనుమరుగు అయ్యేవరకు చూస్తూవుండి పోయాడు రావ్ సాహెబ్ హుస్సేన్ ఎక్కి ఎక్కి ఏడుపు అతని గుండెని కుదిపేసింది. **(సశేషం)**

# న మే భక్తః ప్రణశ్యతి

**(నా భక్తునికి ఎలాంటి నష్టము, కష్టము వుండదు)**




**అ**వతారుని సేవలో తరించి, ధన్యులైన ఓ 50 మంది బాబా ప్రేమికుల విశేష జీవన రేఖా చిత్రాలతో కూడిన ఒక చక్కని గ్రంధాన్ని **న మే భక్తః ప్రణశ్యతి** పేరిట – పలువురి బాబా ప్రేమికులకు, ముఖ్యంగా యువతరానికి ఉపయోగపడేలా,300 పుటలతో, రాయల్ సైజులో (సావనీర్ పుస్తకం సైజు) మెహెర్‌బాబా మాస పత్రిక రూపొందించింది.

కాగా, 2010 మే సంచికలో ఈ నూతన పుస్తక సమీక్షను ప్రచురించనున్నాం. దయచేసి పరిశీలించగలరు.

త్వరలో మీ ముందుకు రానున్న ఈ అపురూప గ్రంధాన్ని బాబా ప్రేమికులందరూ ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.

## విజ్ఞప్తి
## ఎర్ర అక్షరాల అడ్రస్సులు

ఎర్ర అక్షరాల అడ్రస్సులతో గత ఆరు నెలలుగా మెహెర్‌బాబా సంచికలు సుమారు 200 మందికి పైగా పంపుతున్నాము. **వాటినన్నింటినీ మార్చి 2010 నుండి నిలుపుదల చేయవలెనని నిర్ణయించినట్లు తెలియజేస్తున్నాం.**

ఆయా అడ్రస్సులు సరైనవో కావో? పుస్తకాలు సక్రమంగా బట్వాడా అవుతున్నాయో? లేదోనన్న మీమాంశ కూడా మాకు కల్గింది. మీ అడ్రస్సు స్లిప్పులు సరిచూసుకుని, వాటిలో ఏమైనా తప్పొప్పులుంటే మాకు తక్షణం తెలియపరచవల్సింది. మీ పోస్టలు పిన్ కోడ్ కూడా తెలియజేయవల్సింది.

**మాఅడ్రస్సు :** ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ, సికింద్రాబాద్-500087 ఫోన్:99595-53218, ఇమెయిల్: krishnanandm@yahoo.com.





# హజ్రత్‌బాబాజాన్ స్కూలు

మెహెర్‌బాబా హజ్రత్ బాబా జాన్ స్కూలును **ఏప్రిల్ 24, 1925న** ప్రారంభించారు. ఆశ్రమ పాఠశాల, విధానానికి, అస్పృశ్యతా నివారణకు, మెహెర్‌బాబా 1925లోనే శ్రీకారం చుట్టారు. ఆనాటి అవతారుని విధానాలు నేడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయి.

హజ్రత్ బాబాజాన్, స్కూలులో టీచర్‌గా పనిచేసిన బాబా ప్రేమికులు యం.ఆర్. ధాకేఫాల్కర్ నాటి స్కూలు విషయాలు In the company of Avatar Meher Baba by M.R. ధాకే ఫాల్కర్ గ్రంథస్తం చేశారు.

సుమారు 85 సంవత్సరాల క్రితం ప్రారంభించిన నాటి ఆశ్రమ పాఠశాల గురించి క్లుప్తంగా పాఠకులకు తెలియజేయాలని ధాకేజీ రాసిన స్కూలు సంగతులు యతాతథంగా స్వేశ్చానువాదంగా ప్రచురిస్తున్నాం. పరిశీలించగలరు.

### హజ్రత్ బాబాజాన్ స్కూలు గురించి

అవతారుడు నిర్వహించిన ఉచిత ఆశ్రమ పాఠశాల గురించి ధాకే రచనలో ఎన్నో క్రొత్త విషయాలు తెలుస్తాయి.

ఆ రోజుల్లో (1925–26) మెహెర్‌బాబాను సద్గురు శ్రీ మెహెర్‌బాబాగా సంభోదించేవారు. మెహెర్‌బాబా 1925లో హజ్రత్ బాబాజాన్ స్కూలు ప్రారంభించారు. 1929లో పాఠశాలను శాశ్వతంగా మూసివేశారు.

మెహెర్‌బాబా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే పలు కార్యక్రమాలను అర్థాంతరంగా ముగించారు.

ఇదే అవతారుని కార్యక్రమాలలోని విశిష్టత, ప్రత్యేకతాను.

1925–29లలో మెహెర్‌బాబా నిర్వహించిన ఉచిత పాఠశాల కూడా ఆ కోవలోనిదే.

మహాత్మా గాంధీ సయితం అప్పటిదాకా ఉచిత విద్య– అస్పృశ్యతా నివారణ మన దేశంలో ఎక్కడా మొదలు పెట్టలేదు. పాఠశాలలో 50% మంది దళితులకు ఉచిత విద్యా త్వరలో మీ ముందుకు రానున్న ఈ అపురూప గ్రంధాన్ని బాబా ప్రేమికులందరూ ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం్ణ.సవ మెహెర్‌బాబానే తొలుతగా ప్రారంభించారు. ఈ సంగతే బాబా ప్రేమికులు గమనించాలి. ఆయన మొదలు పెట్టి ముగించిన ఆనాటి కార్యక్రమం– నేడు దేశమంతటా అమలవుతోంది కదూ!!

ఇకపోతే, ఈ స్కూలులో మరాఠీ తరగతులు నాల్గవ క్లాసు వరకూ, ఏడవ తరగతి వరకూ ఇంగ్లీషు భోధించారు.

ఏడవ తరగతి విద్యార్థులు మెట్రిక్యులేషన్ పరీక్షకు అర్హులు. ఈ స్కూలు ముంబాయి విశ్వవిద్యాలయంకు అనుబంధ సంస్థగా గుర్తింపు పొందింది.

స్కూలు ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకూ నిర్వహించేవారు.

ఇదొక మహత్తరమైన ఆదర్శ ఆశ్రమ విద్యా సంస్థ అని నా అభిప్రాయం. ఇక్కడ పాఠశాల టీచర్లు 24 గంటలు విద్యార్థుల బాగోగులు గమనిస్తూ వున్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎంపిక కూడా 50% దళితులు, మిగిలిన వారంతా హిందూ, ముస్లిం, క్రైస్తవులూను. ఉదయాన్నే వేడినీళ్ళు, దంతాలు - నోరు శుభ్ర పరుచుకోవడానికై టూత్ పౌడర్ ఇచ్చేవారు. దంతాలు చాలా శుభ్రంగా వుండాలి.

ఇదొక గొప్ప నియమం.

అడపాదడపా అవతారుడు విద్యార్థుల నోరు తెరవమని చెప్పి వాళ్ళ పళ్ళు ఎలా వున్నాయో పరిశీలించేవారు. ఏమైనా లోటుపాట్లు వుంటే బాబా శిష్యుల భరతం పట్టేవారు. పిల్లలందరికీ ఖాకీ నిక్కరు, తెల్ల చొక్కా, స్కూలు యూనిఫారంగా ఇచ్చారు. అలాగే చొక్కాపై కోటు - పాదాలకు జోళ్ళు ఇచ్చేవారు. పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఉచితంగా అందజేశారు.

ఆరోగ్యవంతమైన వంటకాలు నిత్యం వండి- వడ్డించేవారు. వంటకాలు తయ్యారీలో కూడా మెహెర్‌బాబా స్వయంగా తనిఖీ తరచు చేసేవారు. అంతేకాదు, విద్యార్థుల కోసం ఎంతో పరిశుభ్రంగా గల పాయిఖానాల ఏర్పాట్లు చేశారు. బాబానే స్వయంగా ఈ పాయిఖానాల శుభ్రంలో పాల్గొనే వారు. ఒక వారంలో కొంత మంది చొప్పున స్వచ్ఛందంగా పాయిఖానాల శుభ్రత కోసం కొంతమంది టీచర్లు కూడా పాల్గొనేవారు. ఆ తర్వాత పాయిఖానాల శుభ్రత కోసం ఒకరిని నియమించారు. ఆ వ్యక్తి తన పనంతా అయినాక శుభ్రమైన దుస్తులు ధరించి మాతో వచ్చి కూర్చునేవాడు. మెహెర్‌బాబా స్వయంగా ఆశ్రమ విద్యార్థులందరికీ వేడినీళ్ళు, సబ్బుతో స్నానం చేయించేవారు. వాళ్ళ నోళ్ళు, నాసికా రంధ్రాలు శుభ్రం చేసేవారు. టర్కీ టవల్‌తో ఒంటినంతా శుభ్రంగా తుడిచి పేద పిల్లల్ని అక్కున తీసుకునేవారు. బాబాతో పాటు, మా టీచింగ్ సిబ్బంది కూడా పిల్లలకు స్నానాలు చేయించడంలో సహాయం చేసేవాళ్ళం.

ప్రతి పిల్లవానికి బాబా స్వయంగా అన్నం వడ్డించేవారు. ఆశ్రమ విద్యార్థులు ప్లేటు తీసుకుని లైన్లో బాబా ఎదుటకు రాగానే అన్నం, పప్పు, చపాతీ, సబ్జీ వడ్డించేవారు.





ఇదిలా జరుగుతుండగా విద్యార్థులు

**"హరి, పరమాత్మ, అల్లా, అహుర్మజ్దా, గాడ్, యజదాన్ హూ"** అని కోరస్‌లో గీతం ఆలాపించేవారు. మొదటి వరుసలో పిల్లలందరూ ఈ నామం చేయడం పూర్తికాగానే, రెండవ వరుసలోని వారు తిరిగి ఈ నామాన్ని ముక్తకంఠంతో ఆలాపించేవారు.

భోజనం అందరికీ వారి వారి ప్లేట్లలో అందగానే, **'సద్గురు శ్రీ మెహెర్‌బాబాకీ జై'** అని జయజయ ధ్వానాలు చేసి భోజనం తినడం ప్రారంభించేవాళ్ళు.

వారానికి ఓ రోజున వైద్య పరీక్షలు నిర్వహించేవారు. మలేరియా సోకకుండా క్వినైన్ మాత్రలు ఇచ్చేవారు.

ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా టీచర్లు పర్యవేక్షించేవారు. రాత్రిళ్ళు విద్యార్థులు నిద్రపోతుంటే, బాబావారి ఇద్దరు శిష్యులు రాత్రి కాపలాదారులుగా వుండేవారు.

ఇదొక ఆదర్శ విద్యాశ్రమం.

మహాత్ముడు ప్రారంభించక మునుపే అవతారుడు ఆరంభించిన మహోన్నత విద్యా ఆశ్రమం హజ్రత్ బాబాజాన్ ఆశ్రమ పాఠశాల. ఇలాంటి పాఠశాల ఆనాడు మన దేశంలో ఎక్కడ ఉండి ఉండలేదు. ❋


## ఎస్.ఎమ్.ఎస్

ఇది మొబైల్ సమాచార యుగం కదా ! మీ బాబా సెంటర్ సమాచారం, సహవాస్ ఏర్పాటు, మీ పోస్టలు అడ్రస్సులో మార్పులు - మరేదైనా సరే క్లుప్తంగా, మాకు ఎస్.ఎమ్.ఎస్ పంపండి. మా మొబైల్ నంబరు 995 955 3218. అలాగే, మీ ఈ-మెయిల్ ద్వారా krishnanandm@yahoo.com తగిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంపండి.

## srimeherbaba.com

ప్రపంచంలో మీరు ఏ ప్రాంతంలో వున్నా మెహెర్‌బాబా మాస పత్రికను ఇంటర్నెట్‌లో www.srimeherbaba.com లో సందర్శించండి. గత ఏడాది పాత పత్రికలు సయితం, వెబ్‌సైట్‌లో మీరు చూడగలరు. మీ స్పందన తెలపండి.

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

అక్కడ బాబా స్వయంగా వారికి స్నానంచేయించును.

బెంగుళూరులో మహమ్మదు ఏ ఆశ్రమంలోనూ ఉండక మండలితో వారి బంగళాలో నివసించెడివాడు. అక్కడ అతడు పగలు చాలా సేపు మధ్య హాలులో తిరుగుతూ ఉండేవాడు. అక్కడ మహమ్మదు అందరికి యిష్టుడై పోయాడు. 1939 సంవత్సరము ఆఖరికి మండలితో సహకరిస్తూ మంచి వాడుగా మారేసరికి అతను ఉన్నాడని ఎవరికీ బరువుగా తోచేదికాదు.

1940 ఏప్రిల్ ఆరంభంలో బాబా కారులో బెంగుళూరు నుండి మెహెరాబాదుకు తిరిగి వచ్చేరు. పశ్చిమ కనుమలకు కొంకణ దేశ సముద్రతీరమునకు మధ్యవున్న పర్వతశ్రేణులను లోయలను అధిగమించి మిట్టపల్లాలతో నిండిన ఒక సుందరమయిన చుట్టు దారిని బట్టి ఆయన ప్రయాణం చేశారు.

మస్తు ఆశ్రము వారందరూ. పిచ్చి ఆశ్రమము వారందరూ మండలిలోని చాలా మంది మెహెరాబాదు తిన్నగా రైలులో వచ్చారు. ఆ రోజులలో ఇండియన్ రైల్‌వేస్ వారు పెద్ద సమూహంగా ప్రయాణం చేసేవారికి ప్రత్యేకంగా రైలుపెట్టె ఏర్పాటు చేసేవారు. ఇలాంటి కొన్ని రైలు పెట్టలలో వంటకి స్థలం కూడా ఒక చివర ఏర్పరచి వుండేది. ప్రయాణీకులు వారికి కావలసిన ఆహార పదార్థాలు వారే వండుకునే వారు. ఇంక రైలు దిగి వెళ్ళవలసిన పని లేకుండా అన్నీ అందులోనే ఉండేవి. ప్రయాణ సౌకర్యాలు చూడడంలో తెలివైన చాన్‌జీ వీరందరూ అహమదునగర్ వెళ్ళడానికి పెద్ద రైలు పెట్టె నొకదానిని సమకూర్చెను. ఈ ప్రయాణం అన్ని విధాలా చరిత్రాత్మకమైనది. ఇంతకు ముందుగాని, దీని తరువాతగాని కఠినమైన ఈ రైలు పెట్ట బల్లల మీద చిత్ర విచిత్రమైన ఇటువంటి వ్యక్తులు కూర్చుని ప్రయాణం చేయు సంఘటన జరిగియుండదు.

మండలివారు ఇరవైమంది రకరకాల పిచ్చివారు, అయిదుగురు మస్తులు, ఒక లేడి, ఒక నెమలి, ఒక గొఱ్ఱె, ఒక తెల్ల కుందేలు, కొన్ని బాతులు, అయిదు కుక్కలు, మూడు కోతులు, రెండు పెంపుడు పిట్టలు ఇన్నింటితో ఈ ఒక్క పెట్టెలో ఇరుకుగా కూర్చున్నారు. పైగా ట్రంకు పెట్టెలు, కర్ర పెట్టెలు, బల్లలు, కుర్చీలు ఇంకా తప్పని సరిగా కావలసిన వంట సామగ్రి పాత్ర సామాను అన్నీ అందులోనే సర్దుకున్నారు. మెహెరాబాదు నుంచి మొదట్లో బెంగుళూరుకి తీసికెళ్ళినవట్టి, గట్టీ అను రెండు పెంపుడు పందులు మాత్రం ఇప్పుడు లేవు. బెంగుళూరు నుంచి వచ్చే ముందు తాను చంపకుండాను, చంపే ఇంకొకరికి ఇవ్వకుండాను ఈ షరతుల మీద ఒక రైతుకు వీటిని ఇచ్చి వేయడమైనది. బండి బయలుదేరగానే షరియత్ ఖానని మస్తు కాళ్ళకు గజ్జెలు కట్టుకుని, పుంజియా





తన కిరసనాయిలు డబ్బా మీద వాయించే తాళానికి అనుగుణంగా నృత్యం చేయసాగెను. పుంజియా తాళం వేస్తూ అతను కూడా నాట్యం చేశాడు. ఈరుచ్, బైదుల్ కూడా వాళ్ళతో చేరేరు. దారిలో ఒకటి రెండు చోట్ల క్రొత్త వాళ్ళు ఈ పెట్టెలోకి ఎక్కడానికి ప్రయత్నించారు గాని, పెట్టెలో ఉన్న సరుకును చూచి వాళ్ళ మనసు మార్చుకున్నారు.

మళ్ళీ మెహెరాబాద్‌లో పిచ్చి ఆశ్రమం ఎప్పటివలెనో జరుగుచున్నది. కాని ఈ మారు బాబా యొక్క సాంగత్య సౌఖ్యం లేక పోయింది. మే 1940తో బాబా మెహెరాబాద్ చేరుకోగానే కొండ మీద ఏకాంత నివాసానికి వెళ్ళిపోయేరు. ప్రతి రోజూ ఆయనతో సన్నిహితంగా ఉన్న మస్తులకు తన సాంగత్య భాగ్యం కలుగుజేయుచున్నప్పటికీ, పిచ్చి ఆశ్రమానికి మాత్రం ఆయన బాహ్య సహకారం లేకుండానే వదిలి వేసేరు. ఈ మాసములందు పిచ్చి ఆశ్రమం "కుటుంబ గృహాలు" అని పిలువ బడే కొన్ని కుటీరాలలో స్థాపితమయింది. మెహెరాబాద్ మండలి నివాసమునుండి అయిదు నిమిషాలు నడిస్తే చేరుకొనే దూరంలో ఆరంగావ్ గ్రామ శివారులలో ఉన్నాయి ఈ 'గృహాలు'.

ఆరవ భూమికలో ఉండే జలాలీ మస్తు అయిన కరీంబాబాను ఆగస్టు నెలాఖరున కలకత్తా పంపి వేసిన తరువాత పిచ్చి ఆశ్రమంలో ఉన్న మిగతావారిని బాబా తన దగ్గరకు పిలిపించుకొని కొండ మీద మస్తు ఆశ్రమంలో విడిది యిచ్చారు. ఈ అదృష్టవంతులకు బాబా యొక్క నిరంతర సాంగత్యం లభించేది. కాని సెప్టెంబరులోనే పిచ్చి ఆశ్రమం పూర్తిగా ఎత్తి వేశారు. ముందుగా చెప్పకుండానే బాబా మనుష్యులను రావించి, ఈ ఆశ్రమ వాసులను వారివారి గ్రామాలతో దిగబెట్టి రావలసినదని ఆదేశించారు.

పిచ్చి ఆశ్రమం తీసివేసిన సంగతి మండలి వారు హృదయాలలో అట్టే పట్టించుకోలేదు పిచ్చి ఆశ్రమంలో ఎక్కువ శ్రద్ధ తీసికొనిన వారిగురించి అలోచిస్తూంటే ఆశ్రమం ఎత్తి వేయడానికి ముందు మాత్రం కొన్నాళ్ళు సందిగ్ధావస్థలో ఉన్నట్లు మాత్రం జ్ఞాపకం వస్తున్నది. దీనితో సమకాలికం గాను తరువాత కూడా జరిగిన బాబా మస్తు కార్యక్రమము యొక్క ఉజ్జ్వలమైన ప్రకాశం ముందూ ఆయన ఈ పిచ్చివారితో జరిపిన సాంగత్యపు వెలుగు మందకొడిగా కనిపిస్తుంది. రాహూరిలోను మెహెరాబాదులోను ఉన్న పిచ్చి ఆశ్రమాలు కూడా బాబా తరువాత కార్యములతో ఇటువంటి సంబంధమునే కలిగి యున్నవని నేననుకొందును.

ఈ పిచ్చి ఆశ్రమ వర్ణనలో వారి మనసులలో ఉత్పన్నమై యుండుని నేను భావించుచున్న పాఠకులు వెయ్యని ప్రశ్న నొక దానిని కావాలనే నేను తప్పించుకున్నాను ఆ ప్రశ్న ఏమనగా "బాబా సాంగత్యం వల్ల ఈ పిచ్చివారు ఏమయినా నయమయినారా? మామూలు మనుష్యులు అయినారా? లేకపోయినట్లయితే ఈ ఆశ్రమం వలన ప్రయోజన మేమిటి?"

(సశేషం)

# జీవిత సభ్యత్వం

## 2010 మార్చి- ఏప్రిల్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | ఏప్రిల్ 10 | జె.శ్రీనివాస బాబా, హనుమకొండ | రు. 500.00 |
| 2. | ఏప్రిల్ 10 | కె. వెంకటేష్, హైదరాబాద్ | రు. 500.00 |
| 3. | ఏప్రిల్ 10 | డా॥ వి. అశ్విని, హైదరాబాద్ | రు. 500.00 |
| 4. | ఏప్రిల్ 10 | నాగసరపు మెహెర్ విజయ క్రిష్ణ, నరసరావుపేట, గుంటూరు జిల్లా | రు. 1000.00 |
| | | మొత్తం | **రు. 2,500.00** |

# జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. ఒక్క పైసా కూడా పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించలేదు.
4. జీవిత సభ్యత్వం చెల్లించిన సభ్యులు తాము ఎప్పుడు పత్రిక వద్దని కోరితే, తక్షణం, వారు చెల్లించిన జీవిత సభ్యత్వం మొత్తం, వడ్డీ లేకుండా అసలు వాపసు ఇవ్వడమవుతుంది.
5. వార్షిక సభ్యత్వం రూ.100/- 5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు

మా అడ్రస్: **ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**





# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు,
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేనివాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతట గలవు,
నీవు అన్నింట నున్నావు
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకములలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయాలను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంత జ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞాన సాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంత గుణ విశిష్టుడవు,
నీవు సత్య,
జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహా సాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోన్నతుడవు,
ప్రభుడవు
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్దాన్,
అహురామజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు **'ఈజద్'** అనబడు
ఏకైక పూజ్యుడవు.